బ్రిజ్ భూషణ్‌పై చర్యలు తీసుకోవాలి : ఎన్‌ఎఫ్ఐడబ్ల్యు,ఎఐవైఎఫ్,ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర - విశాఖ : ఒలింపిక్ పతక విజేతలైన మహిళా మల్ల యోధులు, మైనర్ మహిళా మల్ల యోధులపై రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (డబ్ల్యుఎఫ్ఎస్ఐ) అధ్యక్షుడు, బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ సింగ్ లైంగిక వేధింపులకు పాల్పడినట్లు వచ్చిన ఫిర్యాదులపై ప్రభుత్వం స్పందించిన తీరు దారుణమని భారత జాతీయ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యు), అఖిల భారత యువజన సమాఖ్య (ఎఐవైఎఫ్), అఖిల భారత విద్యార్థి సమాఖ్య రెజ్లర్లు భారత ఒలింపిక్ అసోసియేషన్‌కి అనుబంధంగా ఉన్న ఇతర ప్రభుత్వ ఏజెన్సీలకు ఎంపీపై ఫిర్యాదులు చేశారని, అధికారులు ఆ ఫిర్యాదులను పట్టించుకోకపోవడంతో వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సి వచ్చిందని తెలిపారు. జనవరి 18, 2023న వారు జంతర్ మంతర్ వద్ద బహిరంగ నిరసనను ప్రారంభించారని, కొన్ని రోజుల తర్వాత న్యాయం జరుగుతుందని అధికారుల హామీ మేరకు వారు దానిని ఉపసంహరించుకున్నారని తెలిపారు. నెలల తరబడి వేచి ఉన్నా వారికి న్యాయం జరగకపోవడంతో, 23 ఏప్రిల్ 2023 న జంతర్ మంతర్ వద్ద నిరసనను పునః ప్రారంభించి నేటికీ కొనసాగిస్తున్నారని, వారి నిరసన ఫలితంగా, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఢిల్లీ పోలీసులు ఎంపీ బ్రిజ్ భూషా సింగ్ పై రెండు ఎఫ్ఐఆర్ లు, ఒకటి పోక్సో కింద, మరొకటి పోష్ చట్టం కింద నమోదు చేశారని చెప్పారు. దేశంలోని మహిళల సుదీర్ఘ పోరాటాలు, భయాందోళనలు, పోష్, పోస్కో వంటి చట్టాలను పార్లమెంటు ఆమోదించిందని తెలిపారు. పోక్సో చట్టం ప్రకారం ఫిర్యాదులను స్వీకరించిన వెంటనే పోలీసులు నిందితులను అరెస్టు చేసి, ఆపై దర్యాప్తు ప్రారంభించాలనే నిబంధన ఉన్నా ఢిల్లీ పోలీసులు బ్రిజ్ భూషణ్ సింగ్ ను అరెస్ట్ చేయకుండా చట్టాలను ఉల్లంఘిస్తున్నారని విమర్శించారు. ఈ వ్యవహారంలో ప్రధాని జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు.

రైల్వే ఆసుపత్రిలో రౌడీయిజం అదుపు చేయండి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : రైల్వే డాక్టర్ విజయ్ కుమార్ ఇంటి పై దాడి చేసిన డాక్టర్లు కాశి పతి, లక్ష్మణరావు, రమేష్ బాబు పై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని, బాధితు డు విజయ్ కుమార్ విధుల్లో రక్షణ కల్పించాలని వి ద సం ఐక్యవేదిక ప్రతినిధులు శనివారం రైల్వే డివిజనల్ ఆసుపత్రి ముఖ్య వైద్య అధికారి తిరుమల జ్యోతిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ బూసి వెంకట రావు మాట్లాడుతూ గత నెలలో అట్రాసిటీ కేసు లో అరెస్టు అయి, స్టేషన్ బెయిల్ పై ఉన్న రైల్వే డాక్టర్లు వైఖరి లో ఏమాత్రం పచ్చాత్తాపం మార్పు రాలేదని, ఇంకా కుల వేధింపులు కొనసాగిస్తూ సాటి ఉద్యోగుల ముందు అవమానిస్తూ బాధిత డాక్టర్ విజయ్ కుమార్ విధులకు ఆటంకం కల్పిస్తున్నారని, ఆ వత్తిడి తట్టుకోలేక బాధితుడు గుండె నొప్పితో ఆసుపత్రి చేరి మానసిక ఒత్తిడి కి గురయ్యారని దీనికి రైల్వే ఉన్నతాధికారులు బాధ్యత వహించాల్సిందేనని డిమాండ్ చేశారు. అధికార దుర్వినియోగం తో కేసులో సాక్షుల ను బెదిరించి, బదిలీలు చేస్తూ మహిళా సిబ్బంది పై కూడా నిందితులు అసభ్యంగా ప్రవర్తించిన డాక్టర్ కాశి పతి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సోడా దాసి సుధాకర్, కోల హరీ బాబు, కొల్లా బత్తుల ప్రసాద రావు, తొర్రె పూడి శ్రీనివాస్, కస్తూరి వెంకట రావు, బంటు కృష్ణా రావు, కే సాధు రావు, జి సి హెచ్ అప్పలరాజు, పి రాజు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

విశాలాంధ్ర - భీమిలి : విశాఖట్నం జిల్లా ఆనంద పురం మండలం బోయి పాలెంకు చెందిన స్వచంద సంస్థ పది రోజుల బాబు శ్రీకాకుళం జిల్లా ఏచర్లమండలం, చిన్న కొంగ్రామ్ గ్రామనికి చెందిన ఢిల్లేశ్వరరావు అనే వక్తి చాలా పేద కుటుంబ, వీరికి ఒక మగ పిల్లవాడు జన్మించినాడు బాబు పుట్టినప్పట నుండి న్యూరో డిసార్డర్ కనిపించటంతో హాస్పిటల్ సిబ్బంది వైద్యం కోసం విశాఖపట్నం జిల్లా అరీలోవ రెయిన్బో చిల్డ్రన్ హాస్పిటల్‌లో అడ్మిట్ చేశారు. హాస్పిటల్ యాజమాన్యం వారు వెంటనే ఒక లక్ష రూపాయలు అమౌంట్ లేకపోవడంతో ఊరులో అప్పు చేసి ఒక లక్ష రూపాయలు కట్టారు ట్రీట్ మెంట్ కోసం ఇంకాఅమౌంట్ ఖర్చు అవుతోంది అని చెప్పడం తో అతనకి ఏం చేయాలో తెలియక సోషల్ మీడియాలో షేర్ చేయడం జరిగింది. దీంతో ఓ ఎస్ జి ఫౌండేషన్, మై బెస్ట్ టీమ్, జై జవాన్ ఫౌండేషన్, ఏ ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్, యరాడ హెల్పింగ్ హాండ్స్, భగత్ సింగ్ చారి ట్రబుల్ ట్రస్ట్, ఎన్ ఎస్ ఆర్ ఐటీ కాలేజ్, రీచ్ఇంగు హ్యాండ్స్, గివ్ బ్లడ్ సేవ్ లైఫ్, కశిం కోట కానిస్టేబుల్ వాసు వీరు అందరు కలసి ఒక లక్ష నలభై అయిదు వేల రూపాయలు అమౌంట్ అందించారు. బాబు యొక్క తల్లిదండ్రులు ఇద్దరు ఈ స్వచ్ఛంద సంస్థలు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

ప్రత్యేకాధికారి ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర - నక్కపల్లి : మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వాహణపైన అమలౌవుతున్న పరిస్థితులు, ప్రభుత్వ కార్యాలయాల పనివిధానాలపై మండల ప్రత్యేకాధికారి దయామణి శనివారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ మేరకు ఎంపిడివో సీతారామరాజు ఆధ్వర్యంలో నక్కపల్లి జగనన్న లే అవుట్లు, శెట్టిబట్జీపేట ఉన్న అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించారు. జగనన్న లేఅవుటుల్లో పనులు వేగవంతంగా గృహ నిర్మాణాలు జరగాలని ఇవో రాజుకు ఆదేశించారు. వేసవి దృష్టిలో ఉంచుకొని చిన్నారుల ఆరోగ్యాలపై జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ఈ సందర్భంగా ఐబిసి సెంటర్‌లో జరుగుతున్న నాడు నేడు పనులను పరిశీలించారు. ముందుగా నక్కపల్లి 50 పడకల ఆసుపత్రిని తనిఖీ చేసారు. ఈ కార్యక్రమంలో ఇవోపిఆర్డీ వెంకటనారాయణ, పంచాయితీ కార్యదర్శి రాజశేఖర్, ఉపసర్పంచ్ వీసం అచ్చిరాజు, టెక్నికల్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ వెంకటేష్ తదితరులు ఉన్నారు.

వలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శం : ఎమ్మెల్యే అదీప్‌రాజ్

విశాలాంధ్ర - పరవాడ : రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన గ్రామ వలంటీర్ వ్యవ్థ దేశానికే ఆధర్శంగా నిలుస్తోందని పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ అన్నారు. శనివారం పరవాడ మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఉత్తమ సేవలందించిన వలంటీర్లకు సేవ మిత్ర, సేవా రత్న, సేవా వజ్ర పురస్కారాలు అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా అదీప్‌రాజ్ మాట్లాడుతూ ప్రభుత్వంలో సచివాలయం వ్యవస్థకి ప్రత్యేక స్థానం ఉందని, అలాంటి సచివాలయంలో వలంటీర్లు చాలా కీలకం అని పేర్కొన్నారు. వలంటీర్ల వల్లే ప్రజలు సకాలంలో విలువైన సేవలు పొందుతున్నారన్నారు. ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా విలువైన సేవలందిస్తున్న వలంటీర్ల పేవలు వెలకట్టలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పైల వెంకట పద్మలక్ష్మీ, జడ్పీటీసీ పైల సన్యాసిరాజు, వైసీపీ రాష్ట్ర సీఈసీ సభ్యుడు పైలశ్రీనివాసరావు, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రామునాయుడు, వైస్ ఎంపీపీ బూస అప్పలరాజు, సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు, ఎంపీడీవో వి.హేమసుందరరావు, మండల పార్టీ&ంట అధ్యక్షుడు కోనరామారావు, నాయకులు వెన్నెల సన్యాసిరావు, బందారు రామారావు, వివిధ సచివాలయాల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

భూముల రీ సర్వే వేగవంతం చేయాలి : జేసీ శివశ్రీనివాస్

విశాలాంధ్ర బ్యూరో - అల్లూరి జిల్లా : భూ హక్కు పత్రాలు పంపిణీకి భూముల రీ సర్వే వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ జె. శివ శ్రీనివాసు అన్నారు. శనివారం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో పాడేరు డివిజన్ తహశీల్దారులు, మండల సర్వే యర్లు, గ్రామ సర్వేయర్లతో భూముల రీసర్వేపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముసాయిదా భూముల రిజిష్టరు పూర్తి చేసి 13 నోటిఫికేషన్ జారీ చేయలని సూచించారు. రీసర్వే, వెక్టరైజేషన్, డేటా ఎంట్రీ ప్రక్రియలకు లక్ష్యాలు నిర్దేశించుకుని ఆ దిశగా పనులు గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేసారు. జిల్లా వ్యాప్తంగా 2676 గ్రామాలకు సర్వే చేయడానికి లక్ష్యాలను నిర్దేశించగా ఇప్పటి వరకు 637 గ్రామాలలో 2 లక్షల 56 వేల 488 ఎకరాల భూములను సర్వే పూర్తి చేసారని పేర్కొన్నారు. మ్యుటేషన్ ప్రక్రియలు చేయాలని చెప్పారు. ఈ సమావేశంలో సర్వే సహాయ సంచాలకులు వై. మోహన నావు, సర్వే ఇన్స్పెక్టర్ ఎస్. నాగేశ్వర రావు, 11 మండలాల తాహశీల్దారులు, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

గ్రధాలయాలు యువత ప్రగతికి పునాదులు

విశాలాంధ్ర - పెందుర్తి : స్థానిక గ్రంధాలయంలో 13వ రోజు వేసవి శిక్షణ శిబిరం నిర్వహించి విద్యార్థులు దిన పత్రికను చదవడం ద్వారా కలుగు లాభాలను గ్రంధాలయ అధికారిని బి. సూర్యకళ వివరించారు. గ్రంథాలయంలో చదువు కొని పోటీ పరీక్ష ద్వారా ఇండియన్ రైల్వేలో ఉన్నత ఉద్యోగం సంపాదించిన ఎం.రవి కుమార్ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు మార్గనిర్దేశం చేసారు. గ్రంథాలయంలోని పుస్తకాలు ఉద్యోగం సంపాదించ డానికి తనకు ఎంతగానో దోహదపడ్డాయని వెల్లడించారు. గ్రంథాలయాన్ని ప్రతి విద్యార్థి వినియోగించుకొని ఉన్నత స్థాయికి చేరాలని ఉద్బోదించారు. గ్రంధాలయం అభివృద్ధి కమిటీ సెక్రెటరీ ఆడారి రామకృష్ణ కార్యక్రమంలో పాల్గొని పర్యవేక్షించారు. డైట్ టీచర్ వసీదా, డిగ్రీ స్టూడెంట్ సబీనా సహా విద్యార్థులు, ఉద్యోగార్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

22న మట్టి వేలం

విశాలాంధ్ర - పద్మనాభం : పద్మనాభం మండలం తాసిల్దారు వారు ఇచ్చిన సమాచారం మేరకు మే 17వ తారీఖున మండలంలోని అనంతవరం పంచాయతీలో పెద్ద చెరువు మట్టి 360 పన్నుల మట్టిని సీజ్ చేయడం జరిగిందని ఈ అనాధికారమెట్టిని మే 22 తారీఖున సాయంత్రం నాలుగు గంటలకు పెద్ద చెరువు దగ్గర గల మరిడిమాంబ గుడి దగ్గర సోమవారం సాయంత్రం నాలుగు గంటలకు వేలంపాటి వేయనున్నామని ఆసక్తి కలిగిన వారు వేలంపాటలో పాల్గొనవచ్చని తెలియజేశారు తాసిల్దారు వారు అనుమతి ఇచ్చిన వెంటనే 24 గంటల్లోపు మొత్తము వేలం పాఠం పాడిన మొత్తం పైకి ము చెల్లించి మట్టిని స్వాధీన పరుచుకోవచ్చునని తెలియ జేశారు. వేలంపాట ముందు రోజు మట్టి నీ పరిశీలించుకొనుట కొరకు మా యొక్క ముందస్తు అనుమతితో పరిశీలించుకోవచ్చునని తెలియజేశారు

ఆహార అలవాట్లే సంపూర్ణ ఆరోగ్యానికి పునాదులు

విశాలాంధ్ర - నర్సీపట్నం : శాఖా గ్రంధాలయం, నర్సీపట్నం నందు విశ్రాంత ఉపాధ్యా యుడు పి.ప్రభాకరరావు కథలతో ప్రారంభించారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డి.దేవి పిల్లలకు మంచి ఆహారపు అలవాట్లు, ఆరోగ్యంపై తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. తాను ఏ విధంగా జాతీయస్థాయి పోటీలలో పాల్గొన్నది తెలియపరిచారు. రిసార్స్ పర్సన్ పి.వి. కనకరాజు స్పోకెన్ ఇంగ్లీష్‌లో లిస్టింగ్ లో రకాలు చెప్పి లిస్టింగ్ మీద గేమ్ ఆడించారు. జి.వెంకటలక్ష్మి, క్రాఫ్ట్ టీచర్, పేపర్ మడత పెట్టి ఏ విధంగా చేపలు చేయాలో నేర్పించారు. ఏ.కార్యక్రమం గ్రంధాలయధికారిని పి.దమయంతి ఆధ్వర్యంలో 52 మంది పిల్లలతో జరిగింది. చివర్లో పిల్లలందరికి ఓఆర్ఎస్ ద్రావణన్ని మరియు బిస్కెట్ పంపిణి జరిగింది.

ఈదురు గాలులతో భారీ వర్షం

విశాలాంధ్ర/ మారేడుమిల్లి : గత కొంతకాలంగా అధిక ఉష్ణోగ్రతలు నమోదయి ఎండ వేడి తట్టుకోలేక ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో గురువారం మధ్యాహ్నం ఒక్కసారిగా ఈదురు గాలులు మెరుపులతో కూడిన భారీ వర్షం కారణంగా భద్రాచలం రోడ్లో ఉన్నటువంటి దుర్గాదేవి ఆలయం దగ్గర భారీ వృక్షం కూలిపోవడంతో ఆలయ పరిసరాలు చిన్నపాటి నష్టం జరిగినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎవరికి ఎటువంటి హాని కలకకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు.

అప్పన్నను దర్శించుకున్న ఆర్టీఐ కమీషనర్

విశాలాంధ్ర - గోపాలపట్నం : ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహలక్ష్మీ నృసింహ స్వామి వారిని రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ రేపాల శ్రీనివాస రావు తదితరలు దర్శించుకున్నారు. ఆలయ సహాయ కార్యనిర్వాహణాధకారి వై.శ్రీనివాస రావు పూల మాల వేసి ఘన స్వాగతం పలికారు. కమిషనర్ తమ గోత్ర నామాలతో స్వామివారికి ప్రత్యేక పూజలు చేయించారు. దర్శనానంతరం వేదపండితులు వేద ఆశీర్వచనం పలికారు. ఏఈఓ స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. శనివారం కావడంతో సింహాద్రి సింహాద్రి అప్పన్న భక్తులతో కిక్కిరిసింది.

అరకులోయలో మెగా వాలీబాల్ టోర్నమెంట్

విశాలాంధ్ర - అరకులోయ : అరకులోయలో జూన్ 8,9 తేదీల్లో గిరిజన సంఘం రాష్ట్ర 8వ మహాసభలు నిర్వహిస్తున్న సందర్భంగా మెగా వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహి స్తున్నట్టు గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు. బాలదేవ్ ఉపాధ్యక్షులు పి.సూర్యనారాయణ నాయకులు కే.మగ్గన్న మీడియా సమావేశంలో ప్రకటించారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.బాలదేవ్ మాట్లాడుతూ గిరిజన పోరాటాల పురిటిగడ్డ అరకులోయలో గిరిజన సంఘం రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్న నేపథ్యంలో యువతకు భాగస్వామ్యం చేయాలని భావిస్తూ మెగా వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామన్నారు. ఆసక్తిగల వాలీబాల్ క్రీడాకారులు తమ జట్టు పేరును ఈనెల 21 నుండి 26 తేదీలోపు ఎంట్రీ ఫీజు 1500 చెల్లించి ఆ జట్టు పేరు నమోదు చేసుకోవాలని కోరారు. జూన్ మొదటి వారంలో మ్యాచులు నిర్వహించబడుతుందని చెప్పారు. వాలీబాల్ క్రీడాకారులు తమ జట్టు పేరు నమోదు చేసుకోవడం కోసం టి సూర్యనారాయణ- 7989488058 కె మగ్గన్న-9490679179 నంబర్లకు సంప్రదించాలని కోరారు.

దాట్ల పెద్దబాబు నిజాలు మాట్లాడాలి : సీపీఎం

విశాలాంధ్ర - తగరపువలస : రైతులు చెప్పిందే నిజమైంది! సాగు సన్యాసిరాజు భూపతి రాజు పద్మనాభ రాజు గారి దగ్గర నుండి రైతులు భూములు కొన్నారన్నమాట వాస్తవం అందుకు సంబంధించిన డాక్యుమెంట్లు ఉన్నవి. సాగు సన్యాసి రాజు గారి దగ్గర నుండి మూడో వాటా భూములు కొన్నారని చెబుతున్నారు అదే సాగు సన్యాసి రాజు గారు రైతులకు భూములు అమ్మారు. 1953లో 11 మంది వారసులకు పంపకం జరగగా9 ఎకరాలే నాకు దక్కిందని దాట్ల పెదబాబు గారు చెబుతున్నారు తమ పదవులను ఉపయోగించి స్థానిక సర్పంచ్‌నీ వీఆర్వోని లోబర్చుకొని రికార్డులని తారుమారు చేసుకొని! పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ గారికి 14 కోట్లకి అమ్ముకున్నట్ల రైతులకు చెప్పడం అక్కడ ఇంగ్లీషులో ఉంది, నేను సంతకాలు చేసేసాను అని రైతులకు చెప్పడం నిజం కాదా అని సిపిఎం పార్టీ నాయకులు రవ్వ నర్సింగరావు ఎస్ అప్పలనాయుడు ప్రశ్నించారు, భూములు రైతులు స్వాధీనంలో నే ఉన్నాయి,. రైతులు గత 120 సంవత్సరాల నుండి సాగు చేసుకుని జీవిస్తున్న సంగతి అందరికీ తెలుసు తమరు కూడా రైతులకు భూములు అమ్మి ఉన్నారు అందువలన పెద్దవారుగా తమ గౌరవాన్ని తగ్గించుకోవద్దు, గౌరవప్రదమైన పదవుల్లో ఉండి రైతులని మోసం చేయవద్దని విజ్ఞప్తి చేస్తున్నాము.

ఘనంగా జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-యలమంచిలి/రాంబిల్లి : పట్టణంలో యలమంచిలి,రాంబిల్లి మండలం పంచదార్ల ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో సినీ నటుడు జూనియర్ ఎన్టీఆర్ పుట్టిన రోజు వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువత పట్టణ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టె పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పి.శివ, ఎమ్.సాయి,ఎమ్. నానాజీ,ఎమ్. శివ,ఎమ్. మహేష్, అభిమానులు పాల్గొన్నారు.

చంద్రబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలపై నిరసన

విశాలాంధ్ర - గోపాలపట్నం : గ్రేటర్ విశాఖ సింహాచలం ఆర్చ్ గోపాలపట్నం బంకు జంక్షన్‌లో చంద్రబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలపై వైసీపీ నాయకులు నిరసన ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్ ఆదేశాల మేరకు జీవీఎంసీ కోఆప్షన్ సభ్యులు బెహరా భాస్కర రావు ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడు ఇటీవల పెందుర్తిలో చేసిన అనుచిత వ్యాఖ్యలపై నిరసన కార్యక్రమం చేపట్టారు.. ఉత్తరాంధ్ర పర్యటనలో భాగంగా పెందుర్తిలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అనేక సంక్షేమ పథకాలపై చంద్రబాబు అనుచిత వ్యాఖ్యలపై గోపాలపట్నంలో వైయస్సార్ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండిస్తూ నిరసన చేశారు. పేదవాడి కోసం జగనన్న అనేక సంక్షేమ పథకాలతో పాటు ఉండడానికి ఇల్లు పట్టాలిస్తే, వాటిలో చనిపోతే కప్పడానికి పనికిరాని స్థలాలు ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిందని అనడం విడ్డూరంగా ఉందన్నారు. గత ప్రభుత్వంలో పేద వాడికి ఇల్లు కూడా ఇవ్వనని చెత్త ప్రభుత్వం టీడీపీ ప్రభుత్వం అని ఎస్ఏ రెహమాన్ ఆవేదన వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఉడా చైర్మన్, పశ్చిమ నియోజకవర్గం పార్టీ పరిశీలకులు ఎస్.ఏ.రహమాన్, డిప్యూటీ మేయర్ జియాని శ్రీధర్, స్వామి నాయుడు, కార్పొరేటర్లు ముద్రువాని, కొణతాల సుధ, బద్రి, ఆళ్ల గణేష్, ఆల్ఫా కృష్ణ, 91వ వార్డు అధ్యక్షులు గునిసెట్టి శ్రీనివాసరావు, 92వ వార్డు అధ్యక్షులు జి.అప్పలస్వామి నాయుడు, జే సి ఎస్ ఇంచార్జ్ మరియు కోపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ గేదెల మురళీకృష్ణ, మాజీ కార్పొరేటర్లు గల్లా శ్రీనివాసరావు, నమ్మి శ్రీనివాసరావు, చుక్క ప్రసాద్ రెడ్డి, అయితంశెట్టి గోపి, ఆళ్ల పైడి రాజు, 91, 92 వార్డుల వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు కన్వీనర్లు, ఆర్పీలు, గృహ సారధులు, పెద్ద ఎత్తున మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆలయ ప్రారంభోత్సవానికి సర్వం సన్నద్ధం

విశాలాంధ్ర - రంపచోదవరం : మండలం పోలవరం గ్రామంలో తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలో నిర్మించిన ఆలయం ప్రారంభోత్సవానికి సర్వం సిద్ధం చేయడం జరిగిందని తిరుమల తిరుపతి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ అధికారి ఏవి ధర్మారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ అధికారి ఏవి ధర్మారెడ్డి మాట్లాడుతూ ఏజెన్సీలోని గిరిజన ప్రాంత ప్రజలకు వెంకటేశ్వర స్వామి ఎల్లవేళలా ఆశీర్వదించే విధంగా ఈనెల 22వ తారీఖున సోమవారం ప్రారంభోత్సవం జరుగుతుందని అదేవిధంగా ఈ ప్రారంభ ఉత్సవానికి ముందుగా ఈనెల 17వ తారీకు నుండి 21 వ తారీకు వరకు మహా సంప్రోచన ప్రోగ్రాం ఆలయ ప్రాంగణంలో నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. 22వ తారీఖున ఆలయం ప్రారంభించిన అనంతరం భక్తులకు సర్వదర్శనం కొరకు అనుమతించడం జరుగుతుందని అదేవిధంగా 22 తారీకు సాయంకాలం ఐదు గంటల నుండి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ ఉత్సవం జరుగుతుందని ఈ ఉత్సవానికి భక్తులు హాజరు కావచ్చని ఆయన తెలిపారు. అదే విధంగా ఈనెల 17వ తారీకు నుండి వివిధ గ్రామాలలో వెంకటేశ్వర స్వామి దేవా లయం ఏర్పాటుచేసిన వాహనం ద్వారా ఈనెల 22వ తారీఖున తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయం ఈనెల 22వ తారీఖున భక్తులకు తెలియజేసే విధంగా ప్రచారం జరుగుతుందని ఆయన తెలిపారు.

రామాయణంలో విశిష్ట పాత్రలపై అవగాహన

విశాలాంధ్ర - సింహాచలం : గ్రేటర్ విశాఖ 98వార్డ్ అడవివరం శాఖ గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరం ఉత్సాహంగా కొనసాగుతుంది. ఇందులో భాగంగా శనివారం, ఆధ్యాత్మిక ప్రవచన కర్త,జ్యోతిష పండితులు మందారపు సత్యనారాయణ పాల్గొని రామాయణం లో విశిష్ట పాత్రల పై అవగాహన కల్పించారు. సమ్మర్ శిబిరం ద్వారా విభిన్న అంశాల మీద శిక్షణ పొందుతున్న విద్యార్థులకు ఆశీర్వాదం చేసారు. గ్రంథాలయ రీడర్స్ ఫోరం కమిటీ అధ్యక్షులు బి.బి.రాజేంద్ర ప్రసాద్, కార్మిక నేత సిహెచ్ ఎస్ఎన్ రాజు లు విద్యార్థులకు, నీతి కథలు,చదివి వినిపించారు. గ్రంథాలయాధికారి ఎన్.వి నరసింహం ఆధ్వర్యంలో జరిగిన. ఈ కార్యక్రమం లో సిబ్బంది యల్లమ్మ, వక్త భాను,పాఠకులు, బి.సూర్యమోహన్, సురేష్, ఎం.అజయ్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు చాక్లెట్లు,బిస్కెట్లు, మజ్జిగ అందజేశారు.తదుపరి క్రికెట్ పోటీలను నిర్వహించారు.ఈ పోటీలకు అజయ్, సురేష్‌లు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.

ఉపాధి పనులను పరిశీలించిన ఎంపీపీ శెట్టి నీలవేణి

విశాలాంధ్ర - అనంతగిరి : శ్రమ శక్తి సంఘాలకు తార్పాన్‌లు పంపిణీ చేసిన ఎంపీపీఅనంతగిరి మండలంలో ఉపాధి హామీ పనులకు హాజరవుతున్న ప్రతి ఒక్క కూలికి 270 రూపాయల పూర్తి పేమెంట్లు అందేలా మస్థర్లు వేయాలని ఏపీవో అర్జున్ కు అనంతగిరి ఎంపీపీ నీలవేణి ఆదేశించారు. మండలంలోని చిలకలగెడ్డ పంచాయతీలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను అధికారులతో కలిసి శనివారం ఆమె పరిశీలించారు.పనుల్లో నాణ్యతను పాటించాలని అదేవిధంగా పనులు చేసిన కూలీలకు పూర్తిస్థాయి పేమెంట్లు అందేలా మస్టర్లు వేయాలని ఆమె సూచించారు. ఉపాధి పనిముట్లను సరఫరా చేయాలని ఎండ వేడి నుంచి ఉపశమనం పొందేందుకు మజ్జిగ వంటి పానీయాలను అందజేయాలని కూలీలు ఆమెను కోరారు.ఈ మేరకు విషయాన్ని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకుని వెళ్తానని ఆమె హామీ ఇచ్చారు. ఉపాధి కూలీలు ఎండ నుంచి ఉపశమనం పొందే విధంగా తార్పాన్లను ఆమె సొంత నిధులతో పంపిణీ చేశారు. కూలీలకు తన వంతు సహాయంగా వీటిని అందిస్తున్నానని ప్రభుత్వం నుంచి పనిముట్లు తార్పానుల వంటివి పంపిణీ చేసే విధంగా తమ నుంచి కోరతామని తెలిపారు. డిమాండ్ ఇచ్చిన పనికి కూలీలు తప్పనిసరిగా హాజరుకావాలని తద్వారా వంద రోజులు పని దినాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో ఏవీవీ కుమార్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ అర్జున్ ఏవో లక్ష్మీనారాయణ ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్లు మెట్లు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఉన్నతంగా చదువుకోవాలి

విశాలాంధ్ర - మల్కాపురం : ప్రతి ఒక్కరూ చదువుకుని, ఉద్యోగాన్ని సంపాదించి, జీవితంలో ఎదగాలని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్ .భాగ్యలక్ష్మి అన్నారు. స్థానిక మల్కాపురం శాఖా గ్రంథాలయంలో నిర్వ హిస్తున్న బాలల వేసవి శిక్షణ శిబిరంలో శనివారం ఆమె మాట్లాడుతూ విద్య వల్ల పేదరికాన్నీ, దోపిడీని జయించ వచ్చునీ, హక్కులను తెలుసుకోవచ్చునీ, ఆత్మగౌరవంతో జీవించవచ్చు అనీ అన్నారు. ప్రముఖ కార్మిక నాయకులు బి.సత్యానందం మాట్లాడుతూ చదువు వల్ల చైతన్యం పెరుగుతుందనీ, చైతన్యం మార్పుకు - అభివృద్ధికి దారితీ స్తుందని అన్నారు. ప్రముఖ రచయిత కె.సత్తిరాజు మాట్లాడుతూ మనిషి జీవితానికి వెలుగునిచ్చేది విద్య మాత్రమే అని అన్నారు. 10 సంవత్సరాల లోపు బాలలకు వై.అనసూయా దేవి ఆటలను నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. మొత్తం కార్యక్రమాలను గ్రంథాలయాధికారి వి.అజయ్ కుమార్ సమన్వయ పరిచారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి సోషలిజమే మార్గం

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం : దేశవ్యాప్తంగా ఉన్న ప్రజా సమస్యల పరిష్కారానికి సోషలిజమే మార్గమని మాజీ శాసనమండలి సభ్యులు ఎంవిఎస్ శర్మ అన్నారు. పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి సందర్భంగా స్టీల్ సిఐటియు ఆధ్వర్యంలో ఉక్కునగరం యూనియన్ కార్యాలయంలో మూడు దశాబ్దాల నూతన ఆర్థిక, పారిశ్రామిక విధానాలు- ప్రభుత్వ రంగం- కార్మికులు- ప్రజలపై ప్రభావం అనే అంశంపై సదస్సు నిర్వహించారు. దీనికి ముఖ్య వక్తగా విచ్చేసిన ఎంవిఎస్ శర్మ మాట్లాడుతూ పెట్టుబడిదారీ సమాజం సమస్యలను సృష్టిస్తోందని వాటి మధ్యలో జీవనం గడుపుతూ, పరిష్కరిస్తామన్న భ్రమలను కల్పిస్తున్న రాజకీయాలను నమ్మడమే ప్రజల అమాయకత్వమని ఆయన వివరించారు. ఇదే సమయంలో సోషలిస్టు దేశాలలో సమస్యలు పరిష్కారం అవడం జరుగుతోందని ఆయన అన్నారు. ఈ సదస్సుకు స్టీల్ సిఐటియు అధ్యక్షులు వైటి దాస్ అధ్యక్షత వహించారు. ముందుగా పుచ్చలపల్లి సుందరయ్య గారి చిత్రపటానికి వక్తలు పూలమాల వేశారు. అనంతరం ఇటీవల స్టీల్ ప్లాంట్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ముఖ్య కార్యకర్త ఉప్పిలి కన్నారావు అకాల మరణం పై సంతాపం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ సెక్టార్ కోఆర్డినేషన్ కమిటి కన్వీనర్ జ్యోతే శ్వరరావు, నగర సిఐటియు అధ్యక్షులు కెఎం శ్రీనివాస్, స్టీల్ సిఐటియు ప్రధాన కార్యదర్శి యు రామస్వామి, పి శ్రీనివాసరాజు, ఒప్పంద కార్మిక సంఘ ప్రధాన కార్యదర్శి నమ్మి రమణ, స్టీల్ సిఐటియు నాయకులు బి.అప్పారావు, కె.గంగాధర్, యు వెంకటేశ్వర్లు, టివికె.రాజు, పుల్లారావు, నీలకంఠం, కృష్ణమూర్తి, బి.తౌడన్న, భానుమూర్తి, డిసిహెచ్ వెంకటేశ్వరరావు, డిఎస్ఆర్‌సి మూర్తి, ఓవి రావు, కె.పి సుబ్రహ్మణ్యం తదితరులతోపాటు వివిధ విభాగాల అధ్యక్ష కార్యదర్శులు, మహిళా సంఘం ప్రతినిధులు, అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

ఘనంగా జూ.ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - పాయకరావుపేట : సినీ హీరో జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు నందమూరి కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. కేక్ కట్ చేశారు. దేవాలయంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు, అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు చింతకాయల రాంబాబు, విశ్వనాధుని శ్రీను, బత్తుల గోవిందు, గదుల అచ్చిబాబు, పక్కుర్తి లోవకుమార్, గింజాల శ్రీను, మేడిశెట్టి వరహాలు, శ్రీరంగం వరహాలు తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణి నృత్య అకాడమీలో సిరివెన్నెల జయంతి వేడుకలు

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : సిరివెన్నెల సీతారామశాస్త్రి 68వ జయంతి వేడుకలు స్థానిక కళ్యాణి నృత్య అకాడమీలో కొడుకుల శ్రీకాంత్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ప్రముఖ గాయకులు కళ్యాణి నృత్య అకాడమీ వ్యవస్థాపకులు ఇంద్రగంటి శ్రీనివాస్ , డిస్టిక్ విజిలెన్స్ అండ్ మొనటరింగ్ కమిటీ సభ్యులు రేబాక మధుబాబు ముఖ్య అతిథులుగా విచ్చేసి, సిరివెన్నెల సీతారామశాస్త్రి ఫోటోకి పోలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ. ఆయనతో నేను కూడా చాలా కార్యక్రమాల్లో పాల్గొనడం సీతారామశాస్త్రి నాకు సన్మానం చేయడం వంటివి నా అదృష్టంగా భావిస్తున్నాను అని సంగీత ప్రపంచంలో సీతారామశాస్త్రి చెరగని ముద్ర వేశారని చెబుతూ ఆయన రచించిన కొన్ని గీతాలు ఆలపించారు. విధాత తలఉపున ప్రభవించినది అంటూ ఆయన రాసిన మొదటి పాటే తెలుగు సినీ ప్రేక్షకుల గుండెల్లో ఆయనకు స్థానం సంపాదించి పెట్టింది. ధన మాయను ఎంత చిన్న చిన్న పదాలలో పొదగగలరో దైవ మాయని కూడా అంతే సులువుగా విడమరచి చెప్పగల ప్రజ్ఞాశలి సిరివెన్నెల. సినీ వినీలాకాశంలో ఎన్ని తారలున్నా చల్లని జాబిలి వెలుగులు పంచుతూ తనకంటూ ఒక సుస్థిర స్థానాన్ని ఎప్పుడో ఏర్పరచుకున్న సిరివెన్నెల లలిత గీతాలు రాయడంలో కూడా ఉపద్రష్టులు. అసలు ఇది అని ప్రత్యేకంగా చెప్పకుండా తెలుగులో ప్రజనీకానీకి తెలిసిన/తెలియని సాహిత్య ప్రక్రియలన్నింటినీ పలకరించేసారు సిరివెన్నెల. అటువంటి మహా రచయిత మన ముందు లేకపోయినా ఆయన పాట రూపంలో మనం హాయిగా ప్రతిరోజు వింటున్నామని అన్నారు.

అభివృద్ధిని చూసి ఓర్వలేక టీడీపీ ఆరోపణలు

విశాలాంధ్ర - ఆనందపురం : రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధి దిశగా ఇల్లు లేనటువంటి ప్రతి పేదవారికి ఇల్లు నిర్మించు కోవాలని ధ్యేయంతో దేశంలోని ఎక్కడా లేనివిధంగా భారీ ఎత్తున ఇల్లా పట్టాలు మంజూరు చేయడంతో పాటు ఇల్లు నిర్మించే ప్రక్రియ లో భాగంగా అమరావతిలో 50,000 మందికి ఇల్లు పట్టాలు ఇవ్వడానికి నిర్ణ యించడంపై పేద బడుగు బలహీన వర్గాలను కించపరిచే విధంగా టిడిపి నేత చంద్రబాబు నాయుడు అహంకారంతో చేసిన వ్యాఖ్యలను ఆనందపురం మండల పార్టీ ప్రెసిడెంట్ బంక సత్యం తీవ్రంగా ఖండించారు.చంద్రబాబు నాయుడు వ్యాఖ్యలను ఈ రోజు నుంచి రెండు రోజులు పాటు రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజక వర్గాల్లో బడుగు, బలహీన, దళిత, గిరిజన, మైనార్టీ, వర్గాలను కలుపుకొని భారీ ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని అలాగే గత ప్రభుత్వం తెలుగుదేశం హయాంలో చేయలేని పనులు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో చేస్తున్నారు అని అది చూసి ఓర్వలేక అహంకారంతో విర్రవీగుతున్నారని రాష్ట్ర అభివృద్ధిని చూసి ప్రజలే చంద్రబాబు నాయు డుకి మళ్ళీ బుద్ధి చెప్తారని ఈ సందర్భంగా తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బంకసత్యం, జడ్పిటిసి కోరాడ వెంకటరావు, మండల కన్వీనర్ గంగ్రెడ్డి శ్రీను, వైస్ ఎంపీపీ బోట్ట రామకృష్ణ, కాకర్లపూడి శ్రీకాంత్, మండల యూత్ ప్రెసిడెంట్ అప్పలస్వామి, విద్యార్థి విభాగం అధ్యక్షులు రౌతు శ్రీను, కోరాడ అప్పలస్వామి నాయుడు, ఎఎంసి మార్కెట్ డైరెక్టర్ రౌతు శ్రీను, సర్పంచులు లంక రాంబాబు, లక్ష్మణ్ రావు, ఎంపీటీసీలు తదితర నాయకులు పాల్గొన్నారు.

15 రోజుల్లో అనకాపల్లి అచ్చుతాపురం రోడ్డు పనులు ప్రారంభం

సిఐఐ ప్రాంతీయ సదస్సులో

రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ వెల్లడి

విశాలాంధ్ర బ్యూరో – విశాఖపట్నం : రాష్ట్రంలోని పారిశ్రామిక అవసరాలపై చర్చించేందుకు త్వరలోనే ఒక కమిటీని ఏర్పాటు చేసి రెండు నెలలకు ఒకసారి విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి ప్రాంతాలలో సమావేశాలు నిర్వహించాలని భావిస్తున్నట్లు రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ చెప్పారు. రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధికి సంబంధించి సిఐఐ ఆధ్వర్యంలో స్థానిక మ్యారియట్ హెూటల్లో శనివారం నిర్వహించిన సమావేశంలో మంత్రి అమర్నాథ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ పరిశ్రమకు చెందిన ప్రతినిధులు వారి వారి సమస్యలను తెలియజేస్తూనే, పారిశ్రామిక ప్రాంతాలలో మౌలిక సదుపాయాలు కల్పనకు సంబంధించిన వివిధ అంశాలను లేవనెత్తారు. షీలా నగర్ నుంచి గాజువాక మీదుగా అనకాపల్లికి విస్తృతమైన రహదారిని నిర్మించాలని, షీలా నగర్ నుంచి లంకెలపాలెం ఫార్మసిటీకి మరొక ప్రత్యేక రోడ్డు ఏర్పాటు చేయాలని వారు కోరారు. అలాగే అనకాపల్లి నుంచి అచ్చుతాపురం రోడ్డు విస్తరణ పనులను త్వరితగతిన చేపట్టాలని కోరారు. అదేవిధంగా పారిశ్రామిక అవసరాల కోసం భూమిని తీసుకున్న సమయంలో వేకెంట్ ల్యాండ్ టాక్స్ చెల్లించడం భారమవుతోందని పారిశ్రామికవేత్తలు మంత్రి అమర్నాథ్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమయంలో మంత్రి అమర్నాథ్ జోక్యం చేసుకుని దీనిపై క్షుణ్ణంగా చర్చించి పారిశ్రామికవేత్తలకు ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. అలాగే ప్రతి ఇండస్ట్రియల్ ఏరియాలో పి హెచ్ సి, ఫస్ట్ ఎయిడ్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని కోరారు. సమస్యలపై స్పందించిన మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో రాష్ట్ర ప్రభుత్వం నెంబర్ వన్ స్థానంలో నిలిచిందని, ఇటీవల జరిగిన పారిశ్రామిక సదస్సులో ప్రముఖ

పారిశ్రామికవేత్తలు హాజరై రాష్ట్ర పారిశ్రామిక విధానాలపై సంతృప్తి వ్యక్తం చేశారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ నూతన పారిశ్రామిక విధానం రాష్ట్రంలోని పారిశ్రామిక ముఖచిత్రాన్ని మార్చనుందని, ఇందుకు పారిశ్రామికవేత్తల సహకారం కూడా ఎంతైనా అవసరమని అన్నారు. పారిశ్రామిక ప్రతినిధులు, ప్రభుత్వ ప్రతినిధులతో కలిపి ఒక కమిటీని ఏర్పాటు చేసి విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి ప్రాంతాలలో రెండు నెలలకు ఒకసారి సమావేశమై, పారిశ్రామికవేత్తల అవసరాలు, పారిశ్రామిక ప్రగతి, మౌలిక సదుపాయాలు తదితర అంశాలపై చర్చించనున్నామని చెప్పారు. పారిశ్రామిక ప్రాంతాలలో పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశించారని ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి అమర్నాథ్ తెలియజేశారు. ఇక విశాఖ ప్రాంతంలో రోడ్ల విస్తరణకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధంగా ఉన్నాయని, చిన్న చిన్న సాంకేతిక సమస్యలను అధిగమించి నిర్మాణ పనులు త్వరలోనే చేపడుతామని చెప్పారు. ముఖ్యంగా అనకాపల్లి అచ్చుతాపురం రోడ్డు విస్తరణ పనులు 15 రోజుల్లో మొదలుపెట్టే అవకాశం ఉందని అమర్నాథ్ వెల్లడించారు. ఈ సమావేశంలో సిఐఐ ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

చింతూరు ఏరియా ఆసుపత్రిలో వైద్య సేవలు ప్రశంసనీయం

విశాలాంధ్ర – చింతూరు : ముంపు మండలాల్లో ఉన్న చింతూరు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు ప్రశంసనీయంగా ఉన్నాయని పాడేరు జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి (డీసీ హెచ్ ఎస్) డాక్టర్ . శంకర ప్రసాద్ తెలిపారు. శనివారం ఆయన చింతూరు ఆసుపత్రిని సందర్శించారు. పేదలకు అందుతున్న వైద్య సేవల గురించి సూపరింటెండెంట్ డాక్టర్ ఎంవీ కోటిరెడ్డి ని అడిగి తెలుసుకున్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు రాష్ట్రాలకు సమీపంలో ఏజెన్సీలో ఉన్న చింతూరు ఆసుపత్రిలో ఎన్నడూ లేని విధంగా కార్పొరేట్ వైద్య సేవలు పేదలకు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసు కుందని తెలిపారు. ఇందులో బాగంగా నే ఇద్దరు గైనకాలజిస్టులను, ఆర్థోపెడిక్,

ఈఎన్టి, పిడియాట్రియన్, జనరల్ మెడిసిన్ ఇతర స్పెషాలిటీ వైద్యుల ను నియమించడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలో సిజేరియన్ ఆపరేషన్ లతో పాటు ఎముకల శస్త్ర చికిత్సలు కుడా రెగ్యులర్గా జరగడం ఈ ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగమన్నారు. అలాగే చిన్న పిల్లలకు సంబంధించిన ఎన్ఆర్సీ, ఎస్ఎన్సీయు వైద్య సేవలు కూడా ఇక్కడ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అలాగే డయాలసిస్ కేంద్రం ద్వారా కూడా ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ యూనిట్లను ఆయన పరిశీలించారు. బ్లడ్ బ్యాంకు, ల్యాబ్, ఫార్మసీ గదులను సందర్శించి రికార్డులు పరిశీలించారు. ఆసుపత్రిలో వైద్యులతో పాటు సిబ్బంది పోస్టులు పూర్తిస్థాయిలో భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. త్వరలోనే చింతూరు ఏరియాలో ఆసు పత్రిలో నాణ్యమైన వైద్య సేవలు అందిస్తామన్నారు. అనంతరం వైద్యాది కారులు సిబ్బందితో ఆయన మాట్లాడారు. ఇక్కడ అందుతున్న వైద్య సేవల పట్ల సంతృప్తి వ్యక్తం చేసారు. అంతకు ముందు గతంలో పని చేసిన సీనియర్ అసిస్టెంట్ కు సంబంధించిన దానిపై విచారణ చేపట్టారు. ఈ కార్య క్రమంలో ఏరియా ఆసుపత్రి సూప రింటెండెంట్ డా.ఎంవీ కోటిరెడ్డి, గైనకాలజిస్టులు డా.రమణా రావు, డా. శశికళ , ఆర్థోపెడిషియన్ డా. కౌశిక్, తదితరులు పాల్గొన్నారు.

వేణుగోపాల శర్మ మాష్టారి శత జయంతి మహెూన్నత సభ

విశాలాంధ్ర – యలమంచిలి : హిందీ మాష్టారుగా పనిచేసి ఎంతోమంది విద్యార్థులకు హిందీ భాషను సులభమైన, సరళమైన పద్ధతిలో బోధించిన ఉపాధ్యాయులు పతి వేణుగోపాల శర్మ శత జయంతి వేడుకను శుక్రవారంనాడు ఆయన కుటుంబ సభ్యులు, శిష్యులు అంతాకలిసి ఘనంగా నిర్వహించారు. కొత్తపేట రామాలయంలో ఏర్పాటు చేసిన సభలో ముందుగా సభాధ్యక్షులు రిటైర్డ్ తెలుగు ఉపాధ్యాయులు, వేద పండితులు శిష్టా సన్యాసిరావు మాష్టారు సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా సభలో పాల్గొన్న ప్రముఖులు మాట్లాడుతూ తాము వేణుగోపాల శర్మ మాష్టారుపై రాసిన పద్యాలను చదివి వినిపించారు. అనంతరం పురాణాలలో మాష్టారుకు ప్రధాన శిష్యరికం చేసి ప్రస్తుతం రామాలయంలో అదే పురాణాలను, భగవద్గీతను ఎంతోమంది విద్యార్థులకు,పుర ప్రజలకు వినిపిస్తున్న శిష్టాసోమయాజులు మాట్లాడుతూ శర్మ మాష్టారు పురాణం వల్లిస్తున్నప్పుడు తమకు ఆయన పేరులో ఉన్నట్లుగానే వేణుగానం వినేటట్టు ఉండేదని ఆనాటి స్మృతులను గుర్తు చేసుకుంటూ గురువు అనే పదానికి అర్థం వివరిస్తూ మాష్టారు రాసిన పాటను పాడి వినిపించారు. తదుపరి శిష్యులు మాట్లాడుతూ మాష్టారు హిందీని చాలా సులభమైన, సరళమైన రీతిలో బోధించడం వలన ప్రస్తుతం మాష్టారు నేర్పిన విద్య ఎంతోమందికి జీవనోపాధిగా ఉపయోగపడిందన్నారు. దిమిలి గ్రామంలో శత జయంతి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన భగవద్గీత శ్లోకాల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం మాష్టారు రచనలు, పాటలు, కవిత్వాల సమ్మేళనాన్ని పొందుపరిచిన వెబ్ సైట్ ను రిటైర్డ్ ఉపాధ్యాయులు దీక్షితు మాష్టారు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పిల్లా కనకమణి త్రినాధ్, రిటైర్డ్, ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,శ్రీ గాయత్రీ వేద పాఠశాల చైర్మన్ సి.హెచ్.సోమేశ్వరరావు, కార్యదర్శి పి.సూర్యనారాయణ మూర్తి, వైసిపి పట్టణ అధ్యక్షుడు ఎర్రయ్య దొర,శర్మ మాష్టారు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా ఫార్మసీ కళాశాల అచీవర్స్ డే

విశాలాంధ్ర – విశాఖ సిటీ : ఆంధ్ర విశ్వవిద్యాలయం ఫార్మసీ కళాశాల కి చెంది, ఉద్యోగాలు సాధించిన విద్యార్థుల ను ప్రోత్సహిస్తూ వారి తల్లిదండ్రులను సత్కరించే కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. అచివర్స్ డే పేరుతో నిర్వహించే ఈ వేడుకల్లో ఏయూ వీసీ ఆచార్య పి.వి.జె.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ యూనివర్సిటీలో విద్య అభ్యసించిన ప్రతి విద్యార్థి కి ఉపాధి కల్పించడమే తమ ధ్యేయమన్నారు. వర్సిటీ ద్వారా తమకు జరిగిన మంచిని ఇతరులకు పంచాలని సూచించారు. విశ్వవిద్యాలయం విద్యార్థులు పూర్వ విద్యార్థుల సంఘంలో సభ్యులుగా చేరాలని సూచించారు. విశ్వవిద్యాలయానికి విద్యార్థులే ప్రధానమన్నారు. ఫార్మశీ విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేకంగా స్టార్టప్ సెల్ ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. ఉన్నతంగా ఎదిగిన ప్రతీ విద్యార్థి తమ అనుభవాలను, జ్ఞానాన్ని వర్సిటీకి తిరిగివ్వాలన్నారు. సమాజానికి తిరిగి సేవచేయాలనే ఆలోచన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో ఫార్మశీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వై. రాజేంద్ర ప్రసాద్, రెక్టార్ ఆచార్య కె. సమత, విభాగ ఆచార్యులు ఆచార్య గిరిజా శంకర్, ఆచార్య మురళీ కృష్ణ, ఆచార్య శైలజ, ప్లేస్మెంట్ అధికారి వి.ఆర్ రెడ్డి తదితరులు ప్రసంగించారు. విభిన్న ప్రాంతాలలో ఉన్నతంగా స్థిరపడిన పూర్వ విద్యార్థులు పలువురు తమ ఉన్నతికి కళాశాల ఉపకరించిన విధానాన్ని వర్చువల్ విధానంలో పంచుకున్నారు. అనంతరం ఉద్యోగాలు సాధించిన 82 మందకి నియామక పత్రాలను అందజేశారు. విద్యార్థుల తల్లిదండ్రులను వేదికపైకి ఆహ్వానించి, వారిని సత్కరించి, విద్యార్థి తమ తల్లిదండ్రుల పాదాలకు నమస్కరించి, ఆశీస్సులు తీసుకున్న తరువాత వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి చేతుల మీదుగా నిమాయక ఉత్తర్వులను విద్యార్థులు స్వీకరించారు.

భారత మహిళ రెజ్లర్లపై లైంగిక దాడికి పాల్పడిన బిజెపి ఎంపి, హర్యానా రాష్ట్ర మంత్రి పదవి తొలగించి అరెస్టు చేయాలి

విశాలాంధ్ర బ్యూరో – అనకాపల్లి : భారత మహిళ రెజ్లర్ల పై లైంగిక దాడికి పాల్పడిన బిజెపి ఎంపి, హర్యానా రాష్ట్ర మంత్రి పదవి తొలగించి అరెస్టు చేయాలని, గౌరవం, న్యాయం కోసం పోరాడుతున్న మహిళ ప్రజా సంఘాల ఐక్యవేదిక మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా మహిళ రెజ్లర్లు పోరాటానికి సంఘీభావంగా 1100 మంది జనాలు చేత సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టి జాయింట్ కలెక్టర్ కు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బి.ప్రభావతి, పి.మాణిక్యం, బి. సుబ్బలక్ష్మి, జి కనకమహాలక్ష్మి మాట్లాడుతూ. భారతదేశానికి అంతర్జాతీయ ఖ్యాతిని, అవార్డులను సంపాదించి పెట్టిన భారత స్టార్ మహిళ రెజ్లర్లు పై లైంగిక దాడులకు పాల్పడిన బిజెపి ఎం.పి బ్రిజ్ భూషణ్ చరణ్ సింగ్, హర్యానా రాష్ట్ర బిజెపి ప్రభుత్వంలో మంత్రిగా కొనసాగుతున్న సందీప్ సింగులను పదవుల నుండి తొలగించి అరెస్ట్ చేసి కఠిన శిక్షలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. న్యాయం కోసం పోరాడుతున్న మహిళ రెజ్లర్ల కు జరిగిన దుస్సంఘటన లో సుప్రీంకోర్టు జోక్యం చేసుకునే అంతవరకు కూడా పోలీసు యంత్రాంగం చట్టపరంగా ఎఫ్.ఐ.ఆర్. కూడా నమోదు చేయకపోవడం ప్రజాస్వామిక విరుద్ధమని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళ రెజ్లర్ల పై లైంగిక దాడిలకు పాల్పడిన వారు బిజెపి ప్రభుత్వంలో పార్లమెంటుకు ప్రాతినిధ్యం వహిస్తున్న బ్రిజ్ భూషణ్ శరన్సింగ్ కాగా మరొకరు హర్యానా రాష్ట్ర ప్రభుత్వం లో బిజెపి అధికారపక్ష మంత్రిగా ఉన్న సందీప్ సింగ్. ఢిల్లీలో న్యాయపోరాటం చేస్తున్న మహిళ రెజ్లర్లను బెదిరిస్తున్న సరే లైంగిక దాడులకు పాల్పడ్డ మంత్రి, ఎంపీలను కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కొమ్ముకాస్తూ రక్షిస్తుంది. అందువలన మహిళ రెజ్లర్లు తమ ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందని కాబట్టి దోషులను చట్టపరంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మహిళా రెజ్లర్లపై దాడులు కి పాల్పడిన బిజెపి ఎం.పి - చరణ్ సింగ్ను అధికార, ప్రభుత్వ పదవుల నుండి తొలగించాలి రెండు హర్యానాలో బిజెపి రాష్ట్ర ప్రభుత్వంలో మంత్రి గా ఉన్న సందీప్ సింగ్ను సంబంధిత పదవుల నుండి తొలగించి మూడు ఈ కేసును నిర్దిష్ట కాలవ్యవధిలో ప్రభుత్వం విచారణ జరిపి న్యాయం చేయాలి పోరాటం చేస్తున్న మహిళ రేజ్లార్లకు రక్షణ కల్పించాలి. నాలుగు ఈ కేసును సుప్రీంకోర్టు జడ్జి లేదా హైకోర్టు రిటైర్డ్ జడ్జిలచే న్యాయ విచారణ జరిపించాలి. నిరసన కారులు, జర్నలిస్టులపై క్రూరంగా ప్రవర్తించిన పోలీసు యంత్రాంగం, డీసీపీలపై తగు చర్యలు తీసుకోవాలి నిరసన ప్రదేశంలో విద్యుత్తును పునరుద్ధరించాలి. అన్యాయానికి వ్యతిరేకంగా నిరసన తెలిపే హక్కును గౌరవించాలి. ఈ కార్యక్రమంలో డిడి వరలక్ష్మి, ఆర్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కామ్రేడ్ కారం శిర మయ్య వర్ధంతి

విశాలాంధ్ర – వి.ఆర్.పురం : మాజీ ఎంపీపీ కామ్రేడ్ కారంశిర మయ్య 2 వర్ధంతిని మండలంలోని ఆయన స్వగ్రామమైన చిన్న మట్టపల్లి గ్రామంలోని స్థూపం వద్ద కారం సిరమయ్య సతీమణి ముత్తమ్మ స్థూపానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.ఎంపీపీ కారం లక్ష్మి జండా ఆవిష్కరించి నివాళులు అర్పించారు. అనంతరం మండల కేంద్రం రేకపల్లిలోని సిపిఎం కార్యాలయంలో కారం శిరమయ్య చిత్రపటానికి జిల్లా కమిటీ సభ్యులు పూనం. సత్యనారాయణ మండల కార్యదర్శి సోయం. చిన్న బాబు, ఆ పార్టీ నాయకులు పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ నిజాయితీ, నిడాంబరత, వారి త్యాగశీలతను నేటి, రేపటి తరాలకు చాటి చెప్తాం..! నేటితరం నేతలు అమరజీవి శిరమయ్య స్ఫూర్తితో, ప్రజాసేవ చేయాలని నాయకులు ఒక సైనికుల పనిచేయాలని పిలుపునిచ్చారు. విద్య వైద్యం సౌకర్యాలతో పాటు మౌలిక వసతులు వ్యవసాయం అభివృద్ధి కోసం ఆయన అహర్నిశలు పాటు పడ్డారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి గౌతమ్ రెడ్డి పేరుతో మెడిటేషన్ సెంటర్

విశాఖపట్నం ఏయూ లో రూ. 1.4 కోట్ల తో ఏర్పాటు

విశాలాంధ్ర – విశాఖ సిటీ : విశాఖ నగరంలోని ఆంధ్ర విశ్వవిద్యాలయంలో మేకపాటి గౌతంరెడ్డి ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ మెడిటేషన్ అండ్ ధమ్మ పేరుతో ఓ మెడిటేషన్ సెంటర్ ను ఏర్పాటు చేయనున్నారు. దీనికిగాను శనివారం ఉదయం వర్సిటీ ప్రాంగణంలో భూమిపూజ పనులను ప్రారంబించిన మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన రెడ్డి చేతుల

మీదుగా ప్రారంభించారు. ఏయూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అసెంబ్లీ మందిరం వెనుక భాగంలో నూతనంగా మహాబోధి సొసైటీ నిర్వహించే ఈ కేంద్రం నిర్మాణానికి అవసరమైన నిధులు రూ. 1.4 కోట్లను మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన రెడ్డి అందజేస్తున్నట్లు ప్రకటించారు. నగరం మధ్యలో విశాఖ ప్రజలకు ఉపయుక్తంగా ఇంతటి సువిశాల ప్రాంగణంలో మెటిటేషన్ సెంటర్ ను ఏర్పాటు చేయాలనే ఆలోచన ఎంతో గొప్పదన్నారు. దీనికి తన కుమారుడు మేకపాటి గౌతరం రెడ్డి పేరు పెట్టడం స్వాగతిస్తున్నామన్నారు. దీనికి ఆరు నెలల కాలంలో పూర్తిచేయాలని వీసీ సూచించడం మంచి పరిణామమన్నారు. ఆధ్యాత్మిక చింతనను పంచే విధంగా ఈ ప్రాంగణం నిలుస్తుందన్నారు. సెంటర్ నిర్మాణానికి అవసరమైన నిధులను తాము సమకూర్చడం. జరుగుతుందని ప్రకటించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో నూతన భవనాల నిర్మాణం, మైదానాల అభివృద్ధి, సిఎస్ఆర్ నిధులతో చేస్తున్న మౌలిక వసతుల కల్పన వంటి కార్యక్రమాలు తనకు ఎంతో ఆనందాన్ని ఇస్తున్నాయన్నారు. వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి ఎంతో మంచి ఆలోచనతో ఏయూను అభివృద్ధి చేస్తున్న విధానం తనకు ఎంతో ఆనందాన్ని ఇస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్, ధమ్మచార్య విజయ్ కుమార్, ఏయూ ఇంజనీర్ ఆర్. శంకర రావు, ఆర్కిటెక్ భీమేష్, ఆచార్య వి.డి సత్యపాల్, ఆచార్య టి.షారోన్ రాజు, ఆచార్య ఎస్.పి.డి పాల్, బౌద్ధ బిక్షువులు పెద్దసంఖ్యలో ఏయూ ఆచార్యులు, పరిశోధకులు పాల్గొన్నారు.

ఏయూ వీసీ ప్రసాద్ రెడ్డికి ముమ్మన అభినందనలు.

విశాలాంధ్ర – పెందుర్తి : జాతీయస్థాయిలో 9వ ర్యాంక్ సాధనకు విశేష కృషి చేసిన ఆంధ్ర యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రసాద్ రెడ్డికి, జీవీఎంసీ 95వ వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు అభినందనలు తెలియజేసారు. శనివారం ఏయూలో ప్రసాద్ రెడ్డిని కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రసాద్ రెడ్డి వైస్ ఛాన్సలర్ గా బాధ్యతలు చేపట్టిన అనతి కాలంలోనే జాతీయ స్థాయిలో గుర్తింపు రావడం ప్రశంసనీయమన్నారు. విద్యా విధానములో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని కొనియాడారు. అంతేకాకుండా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన నాడు - నేడు కార్యక్రమం ద్వారా ఆంధ్ర యూనివర్సిటీ రూపురేఖలు పూర్తిగా మార్చేసారని వెల్లడించారు. ఆంధ్ర యూనివర్సిటీ ప్రాంగణం అంతా ఆహ్లాదకరంగా, పచ్చదనంతో నిండి ఉండేలా, మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారని తెలిపారు.

పాలిసెట్లో సువర్ణలక్ష్మికి 2349వ ర్యాంకు

విశాలాంధ్ర – పాయకరావుపేట : పాలిసెట్ ఫలితాల్లో పట్టణంలోని లింగాలతోట కాలనీకి చెందిన కస్తూరి సువర్ణలక్ష్మి 2349వ ర్యాంకు సాధించింది. సువర్ణలక్ష్మి 10వ తరగతిలో 576 మార్కులు సాధించింది. తమ కుమార్తెకు 2349 ర్యాంకు సాధించడం పట్ల తల్లిదండ్రులు రాంబాబు, పుష్ప ఆనందం వ్యక్తం చేశారు.

ది బిగ్ సమ్మర్ తీసుకువచ్చిన ఫ్యాబిండియా

విశాలాంధ్ర– విశాఖ సిటీ : వేసవికాలం దృష్ట్యా భారతీయ పాశ్చాత్య దుస్తులలో వారి వేసవి శైలుల కోసం ఫ్యాబ్ ఇండియా లో నూతన కలెక్షను బిగ్ సమ్మర్ పేరుతో అందుబాటులోకి తీసుకువచ్చినట్టు ఫ్యాబిండియా ప్రెసిడెంట్, సేల్స్ అజయ్ కపూర్ వెల్లడించారు.

సమకాలీన రూపకల్పనతో ప్రత్యేకంగా తీర్చిదిద్దిన కుర్తాలు, చీరలు, షర్టులు, ప్యాంటుల నుండి షాపింగ్ చేయండి. మరియు చక్కటి భారతీయ ఆభరణాలు, బ్యాగులు మరియు పాదరక్షలతో సహా అధునాతన ఉపకరణాలు ఫ్యాబ్ ఇండియా స్టోర్ లలో అందుబాటులో ఉన్నాయన్నారు. సాఫ్ట్ లినెన్, ఆధునిక అలంకరణ వస్తువులు, దృఢమైన ఫర్నిచర్ ఆకట్టుకునే కిచెన్ వేర్లపై ఇంటి సేకరణకు కూడా ఉన్నాయి అన్నారు. రోజువారీ లుక్స్ కోసం లేదా ప్రయాణం విశ్రాంతి అవసరాల కోసం అయినా వేసవి '23ని ఫాబిండియా అందించే క్యూరేషన్ అనుభవాలతో వేడుకగా చేయాలనుకుంటున్నామని చెప్పారు.

రేబాకలో 23న మినీ జాబ్ మేళా

విశాలాంధ్ర బ్యూరో – అనకాపల్లి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉద్యోగ కల్పనలో భాగంగా రేబాక గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల నందు ఈ నెల 23 న 4 కంపెనీలతో మిని జాబ్ మేళా నిర్వహిస్తునట్టు రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి జిల్లా అధికారి టి. చాముండేశ్వరరావు తెలియ జేసారు. ఈ ఇంటర్వ్యూలకు పదవ తరగతి నుండి పి .జి వరకు చదువుకొని 18 నుండి 35 సంవత్సరముల లోపు యువతీ ,యువకులు పాల్గొనవచ్చు. మరిన్ని వివరాలకు 7013342667, 7036363272, నంబర్లను సంప్రదించాలని ఆయన కోరారు.

రాష్ట్రంలోని బీమా సంస్థలతో ఐఆర్డిఏఐ ప్రతినిధుల భేటీ

విశాలాంధ్ర– విశాఖ సిటీ : బీమా నియంత్రణ సంస్థ ఐ ఆర్ డి ఏ ఐ భారతదేశంలో బీమా వ్యాప్తిని విస్తృతం చేయటానికి దేశంలోని ప్రతి మూలకు బీమాను తీసుకు పోవడానికి ప్రతి బీమా సంస్థకు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను కేటాయించింది. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన శతాబ్ది సంవత్సరం 2047 నాటికి 'అందరికీ బీమా' అందించాలనే లక్ష్యంతో ప్రారంభించిన ఐఆర్డిఏఐ విజన్ 2047 ప్రణాళికకు అనుగుణంగా ఈ నిర్ణయం ఉంది. ఈ కార్యక్రమం కింద, యూనివర్సల్ సోంపో జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ, స్టార్ హెల్త్ అండ్ అలైడ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్, ఏగాన్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ ప్రధాన బీమా సంస్థలుగా పనిచేయడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేటాయించబడ్డాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వ్యక్తులందరికీ సమగ్ర బీమా కవరేజీని అమలు చేయడానికి, ఆంధ్రప్రదేశ్లో బీమా వ్యాప్తిని విస్తృతం చేయటం పై చర్చించడానికి అన్ని ప్రధాన బీమా కంపెనీల ప్రతినిధులు మే 19న సమావేశమయ్యారు.

ట్రాక్టర్ డీకొని ఒకరు మృతి



విశాలాంధ్ర – పరవాడ : ట్రాక్టర్ ఢీకొని ఒకరు మృతి చెందిన ఘటన పరవాడ మండలం నాయుడుపాలెంలో శనివారం చోటు చేసుకుంది. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. వాడచీపురుపల్లికి చెందిన ఎన్నేటి పెంటారావు (40) డ్రైవర్గా పని చేస్తుంటాడు. ఉదయం 9 గంటల సమయంలో పెంటారావు స్కూటీపై మెట్టపాలెం వైపు నుంచి వాడచీపురుపల్లి వస్తుండగా నాయుడుపాలెం సచివాలయం సమీపంలో ఎదురుగా వెళ్తున్న ట్రాక్టర్ బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో పెంటారావు తల నుజ్జు నుజ్జయి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి వివాహం కాలేదు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టరం నిమిత్తం అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అనుమానంతో విశాఖ బీచ్లో ప్రియురాలని చంపిన ప్రియుడు...

పోలీసుల ఎదుట లొంగుబాటు...

వివరాలు వెల్లడించిన డిసిపి విద్యాసాగర్ నాయుడు..

విశాలాంధ్ర బ్యూరో – విశాఖపట్నం :

విశాఖలో ఇటీవల కాలంలో మహిళలపై హత్యలు అధికమవుతున్నాయి. అతి స్నేహం అనుమానంగా మారి ప్రాణాలు తీసే పరిస్థితి నెలకొంటుంది. శుక్రవారం అర్ధరాత్రి విశాఖ బీచ్ లో ఓ వివాహితను తన ప్రియుడు హత్య చేసిన సంఘటన విశాఖలో తీవ్ర సంచలనం రేపింది. శనివారం రాత్రి డిసిపి విద్యాసాగర్ నాయుడు మీడియా సమావేశంలో హత్య జరిగిన వివరాలను తెలియజేశారు. పరవాడ ప్రాంతానికి చెందిన గోపాల కృష్ణ (28) విజనగరం జిల్లా కొత్తవలస ప్రాంతానికి చెందిన కోడి శ్రావణి (26) నగరంలోని జగదంబ జంక్షన్ వద్ద ఓ చెప్పుల షాపులో లో పనిచేస్తుంది. శ్రావణి కి ఏడాది క్రితం ఓ వ్యక్తితో వివాహం జరిగింది. భర్తతో మనస్పర్ధలు రావడంతో శ్రావణి తల్లివద్దె ఉంటుంది. పెళ్లికి ముందే గోపాలకృష్ణతో పరిచయం ఉన్న శ్రావణి తనకు ఇష్టం లేని పెళ్లి చేశారంటూ తరచు గోపాలకృష్ణకు తెలియజేస్తూ ఉన్నట్లు తెలిసింది. వీరిద్దరి స్నేహం కొనసాగుతుండగా శ్రావణి మరో వ్యక్తితో ఇష్టంగా మాట్లాడడం అనుమానం తో గోపాలకృష్ణ అనేకసార్లు శ్రావణి తో గొడవ పడినట్లు కూడా తెలిసింది. శుక్రవారం రాత్రి గోపాలకృష్ణ శ్రావణి కి ఫోన్ చేసి బీచ్ కి రమ్మని కోరినట్లు పోలీసుల విచారణలో తేలినట్లు పోలీసులు వెల్లడించారు. షాపులో విధులు ముగించుకుని రాత్రి 11 గంటల సమయంలో బీచ్ లోని గోకుల్ పార్కు వద్దకు చేరుకున్న శ్రావణి, గోపాలకృష్ణ దాదాపు రెండు గంటల పాటు వాదోప వాదనలకు దిగి, పీక నమిలీ, ముఖంపై రాళ్లతో కొట్టి చంపినట్లు పోలీసుల విచారణలో వెల్లడయింది. మృతి చెందిన శ్రావణి మృతదేహాన్ని అక్కడే వదిలి ఏమీ తెలియనట్లు గోపాలకృష్ణ పరవాడకు బయలుదేరి వెళ్ళగా మార్గమధ్యంలో తెల్లవారుజాము 3 గంటల సమయంలో గాజువాక వద్ద పోలీసులకు పట్టుబడ్డాడు. పోలీసులు గట్టిగా విచారించడంతో విషయాన్ని తెలపడంతో వెంటనే గాజువాక పోలీసులు మహారాణిపేట పోలీసులకు సమాచారం అందించడంతో తెల్లవారుజాము నాలుగు గంటల సమయంలో గోకుల్ పార్కు వద్ద శ్రావణి మృతదేహం కనిపించింది. వెంటనే మహారాణిపేట పోలీసులు మృతదేహాన్ని కేజీహెచ్ మార్చురీకి తరలించారు. ఫిర్యాది కోడి ఈశ్వరమ్మ ఇచ్చిన రిపోర్టు ప్రకారం ఆమె కొత్తవలస లో టిఫిన్ సెంటర్లో పనిచేస్తుందని, ఆమెకి ఇద్దరు ఆడపిల్లలు కాగా, తన రెండవ కుమార్తె శ్రావణి కుమారి వయసు 28 సంవత్సరాలు, వివాహం జరగగా తన భర్తతో జరిగిన గొడవలు కారణంగా తన భర్తకు దూరంగా కలిసి ఉంటున్నట్లు, మృతురాలు జగదాంబ వద్ద చెప్పుల షాపులో సేల్స్ గర్ల్ గా పని చేస్తున్నదని, సుమారు రెండు నెలల క్రితం నుండి మృతురాలు గోపాలనే వ్యక్తితో చనువుగా ఉంటున్నట్లు ఈ విషయమే మృతురాలు తల్లి అడుగ్గా అతను తన స్నేహితుడని తెలియపరిచినట్లు తల్లి వెల్లడించినట్లు డిసిపి తెలియజేశారు. కొత్తవలసలో తల్లి ఇంటి వద్దకు వెళ్లి శ్రావణి తనతో వచ్చేయమని తాను పెళ్లి చేసుకుంటానని గొడవ కూడా చేశాడని, అందుకు తన కుమారి గోపాల్ ను పెళ్లి చేసుకునే ఉద్దేశం లేదని చెప్పగా గోపాల అక్కడనుండి వెళ్ళిపోయడని తల్లి తెలియజేసినట్లు డిసిపి వెల్లడించారు. మళ్లీ శుక్రవారం రాత్రి బీచ్ కు తన శ్రావణి రమ్మని ఆపై చనువుగా ఉన్న సమయంలో వెంకటేష్ తో ఉన్న సాన్నిహిత్యం గురుంచి ప్రశ్నించినప్పుడు మాటా మాటా పెరగడం తో ఆవేశంలో గోపాల్ గొంతు నులిమివేయగా, శ్రావని అపస్మారక స్థితి లోనికి వెళ్ళింది, అంతట భయంతో ఆమెను అక్కడే

వదలి, గోపాల్ గాజువాక పోలీసు స్టేషన్ కు వెళ్ళి లొంగిపోయాడు.గోపాల్ కృష్ణ స్వగ్రామం రెడ్డి తుంగ్లం, సాయిబాబా టెంపుల్ దరి, పెదగంట్యాడ, గాజువాక, విశాఖపట్నం కాగా, ముద్దాయి వృత్తి రీత్యా పెయింటింగ్ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ముద్దాయి రెడ్డి తుంగ్లం లో ఉంటున్నపుడు, శ్రావణి అనే అమ్మాయి తన తల్లి దండ్రులతో అక్కడే నివాసం ఉన్నపుడు పరిచయం ఏర్పడిందని పోలీసుల విచారణలో వెల్లడయింది. ఆ తరువాత శ్రావణి కుటుంబం కొత్తవలస వెళ్లిపోయినట్లు అక్కడ నుంచి బ్రతుకు తెరువు కోసం గోవా వెళ్ళినారు. శ్రావణి కి గోవా లో ఉన్నపుడు గుంటూరు కి చెందిన వ్యక్తి తో పెళ్లి అయ్యింది, గొడవలు కారణం వేరు గా ఉంటుందని, ప్రస్తుతం కొత్తవలస లో తన అమ్మ వాళ్ళతో కలిసి ఉంటుందని, శ్రావణి నిందితుడు ఇద్దరు తరచు ఫోన్ మాట్లాడుకుని తిరుగుతూ, సన్నిహితంగా ఉండే వాళ్ళు. ఆ తరువాత నుంచి ఇద్దరం ఒకరినొకరు ప్రేమించుకొని పెళ్లి చేసుకోవాలి అని అనుకున్నారని, ఇరువురి మధ్య శారీరక సాన్నిహిత్యం ఉన్నట్లు దర్యాప్తు లో తెలిసిందని పోలీసులు వెల్లడించారు. అంతేగాక, శ్రావణిని వివాహం చేసుకునే ఉద్దేశ్యంతో, గోపాల్ పరవాడ లో ఒక రూమ్ అద్దెకి తీసుకొని, వారిద్దరూ పరవాడలో లో సహజీవనం చేసేవారని, అదే సమయం లో అతని స్నేహితుడు వెంకటేష్ ని పరిచయం చేసాడని, నిందితుడు లేని సమయంలో ఎక్కువగా వెంకటేష్ తో ఫోన్ మాట్లాడడం వలన శ్రావణి మీద గోపాలకు అనుమానం వచ్చిందని విచారణలో వెల్లడైందని పోలీసులు తెలియజేశారు. ఈ మీడియా సమావేశంలో మహారాణిపేట సిఐ రమణమూర్తి ఇతర అధికారులు ఉన్నారు.

నాడు - నేడు పనులను త్వరితగతిన పూర్తి చేయండి

విద్యాశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్

విశాలాంధ్ర - చింతపల్లి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాడు నేడు పథకం పనుల ద్వారా పాఠశాలలను సుందరంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో చేపట్టిన పనులను త్వరిత గతిన పూర్తిచేయాలని ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ అన్నారు. శనివారం మండలంలోని లంబసింగి పాఠశాలను పాడేరు సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేక్‌తో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిథిలావస్థకు చేరిన పాఠశాలల స్థానంలో నూతన భవనాల నిర్మాణానికి నాడు నేడు పథకం ఎంతో ఉపయోగకరమన్నారు. అదేవిధంగా మరమ్మతులకు గురైన పాఠశాలలను గుర్తించి వాటిని కూడా మరమ్మతులు చేపట్టి వినియోగంలోకి తీసుకురావడం, అర్థాంతరంగా నిలిచిపోయిన పాఠశాలలను త్వరిత గతిన పూర్తి చేసేందుకు అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. బాలబాలికలు రక్తహీనత సమస్యతో బాధపడుతూ అనేక సమస్యలకు గురవుతున్నారని, వారి సమస్యలపై

ఎప్పటికప్పుడు తల్లిదండ్రులకు సూచనలు అందిస్తూ, ఆరోగ్యం పై అవగాహన కల్పిస్తూ, మందులు సక్రమంగా అందించవలసిన బాధ్యత ఆరోగ్య శాఖ సిబ్బందిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఈ ఈ డి వి ఆర్ ఎం రాజు, డి ఈ చాణిక్య, ఏ టి డబ్ల్యూ ఓ జయ నాగలక్ష్మి, ఎంఈఓ ప్రసాద్, ఎంపీడీవో లాలం సీతయ్య, తహసీల్దార్ ఎస్ వి ఎల్ ప్రసాద్, లంబసింగి వైద్యాధికారినిలు మారెమ్మ, నీరజ, లంబసింగి మాజీ సర్పంచ్ కే రఘునాథ్, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించని సర్వసభ్య సమావేశాలు ఎందుకు

విశాలాంధ్ర - చింతపల్లి: సమస్యలు పరిష్కారం కాని సర్వసభ్య సమావేశాలు ఎందుకని, ప్రతిపాదించిన సమస్యలు సైతం పరిష్కరించడంలో అధికారులు విఫలం చెందుతున్నారని మండలంలోని వివిధ పంచాయతీలకు చెందిన ఎంపీటీసీ సభ్యులందరూ ముక్తకంఠంతో శనివారం జరిగిన సర్వసభ్య సమావేశాన్ని బహిష్కరించారు. మండలంలోని మారుమూల గ్రామాలలో నెలకొన్న సమస్యలతో పాటు, ఎంపిటిసి సభ్యులమైన తమ వేతనాల కోసం గడచిన రెండేళ్లుగా ప్రతి సర్వసభ్య సమావేశంలోనూ అడుగుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడం, కొంతమంది అధికారులు సర్వసభ్య సమావేశానికి డుమ్మా కొడుతున్నారన్న ఆరోపణతో శనివారం నిర్వహించ తలపెట్టిన సర్వసభ్య సమావేశానికి ఎంపీటీసీ సభ్యులు నిరసన తెలుపుతూ బహిష్కరించి ఎంపీపీ అనూష దేవి అధ్యక్షతన వాయిదా తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఎంపీటీసీ సభ్యులుగా పోటీ చేసిన సమయంలో ప్రజలకు తాము ఇచ్చిన హామీలు నెర వేర్చేందుకు సైతం అధికారులు సమావేశానికి రాకపోవడం తమను అవమానపరచడమేనని ఎంపీ టీసీలు ఆరోపించారు. మండలంలోని మారుమూల గ్రామాలకు రహదారి, రవాణా, విద్య, వైద్యం, త్రాగునీటి కల్పనకు ప్రతిపాదించినప్పటికీ ఆ సమస్యలు పరిష్కరించడంలో మండల స్థాయి అధికారులు చొరవ చూపకపోవడం బాధాకరమన్నారు. గత నెలలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పలు పంచాయతీల సర్పంచుల ద్వారా ఉపాధి హామీ పథకం పనులు చేపట్టడం జరుగుతుందని, ఆ ఉపాధి హామీ పథకం పనులలో ఆ పంచాయతీ ఎంపిటిసిలకు సమాచారం అందించడం లో అధికారులు వివక్ష చూపుతున్నారని ఎర్రబొమ్మల ఎంపీటీసీ సభ్యుడు సత్తిబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధులకు విలువ లేనప్పుడు ఈ పదవులు ఎందుకని ఆయన అసహనం వ్యక్తం చేశారు. ఆ ఉపాధి పథకం పనులలో ఆ పంచాయతీల సర్పంచులతోపాటు ఎంపీటీసీ సభ్యులను సమన్వయం తో పనులు చేపడితే మరింత అభివృద్ధి చెందే అవకాశాలు ఉన్నాయన్నారు. అదే విధంగా ఎంపీటీసీ సభ్యులుగా గెలుపొంది సుమారు రెండేళ్లు కావస్తున్న తరుణంలో ఎంపిటిసి సభ్యులకు అందవలసిన గౌరవ వేతనం ఇంతవరకు అందించక పోవడానికి కారణాలేమిటో అధికారులు సమాధానం చెప్పాలని ఎంపీటీసీలు డిమాండ్ చేశారు. ఈ సమస్యలను పరిష్కరించడంలో అధికారులు వైఫల్యం చెందడం వలననే మండల సర్వ సభ్య సమావేశాన్ని బహిష్కరించడంతోపాటు నిరసన తెలుపుతూ వాయిదా తీర్మానం ప్రవేశపెట్టడం జరిగిందని ఎంపీపీ అనూష దేవి, వైస్ ఎంపీపీలు శారద, వెంగళరావు, ఎంపీటీసీలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని పంచాయతీల ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

సబ్సిడీపై విత్తనాలు

విశాలాంధ్ర - చీడికాడ: పైరు విత్తనాలు రైతులకు 50శాతం సబ్సిడీపై అందిస్తున్నామని వ్యవసాయ శాఖ ఏఓ శ్రీనివాస్ అన్నారు. జనము, జీలుగ, పిల్లిపెసర విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. జీలుగ విత్తనాలు 10 కేజీలు, 395 పిల్లి పెసర, 8 కేజీలు 388 జనము 10 కేజీలు 420 రూపా యలకు సబ్సిడీ పోను రైతులకు అందిస్తున్నామన్నారు. విత్తనాలు కావలసిన రైతులు రైతుభరోసా కేంద్రాలలో వ్యవసాయ ఉద్యానవన సహాయకులు వద్ద రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని రైతులు వినియో గించుకోవాలని కోరారు.

దేవాలయం ప్రారంభోత్సవానికి విస్తృత ప్రచారం

విశాలాంధ్ర - రంప చోడవరం: రంపచోడవరం మండలం ఐ పోలవరం గ్రామ సమీపంలోని తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలో నిర్మించిన శ్రీవెంకటేశ్వర స్వామి వారి ఆలయం ప్రారంభోత్సవానికి ఏజెన్సీలోని తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి దేవాలయం వారి ఆధ్వర్యంలో ప్రచార రథం ద్వారా ప్రచారం చేస్తున్నారు. ఈనెల 22వ తేదీన కార్యక్రమం జరుగుతుందని టీటీడీ దేవాలయ జనరల్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి గుణ భూషణ రెడ్డి తెలిపారు.

వేసవి బాక్సింగ్ శిబిరం

విశాలాంధ్ర - మల్కాపురం: 40వ వార్డు షిప్ యార్డు జీవి నిలయం గ్రౌండ్లో జగనన్న వేసవి శిబిరాలలో భాగంగా బాక్సింగ్ శిబిరాన్ని వార్డు కార్పొరేటర్ గుండుపు నాగేశ్వరావు ప్రారంభించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిల్లలపై ఎంతో శ్రద్ధతో విద్యపై గాని, క్రీడలపై గాని ఎంతో మక్కువతో ఈ వేసవి శిబిరాలను ప్రారంభించడం జరిగిందని అన్నారు. బాక్సింగ్ లో శిక్షణ తీసుకొని పోటీలలో మెడల్స్ సర్టిఫికెట్ స్పోర్ట్స్ కోటాలో మంచి ఉద్యోగం వచ్చే విధంగానే చూడాలి తప్ప వీధి రౌడీల్లాగా తిరగకుండా మంచి పేరు ప్రతిష్ఠలు తెచ్చుకోవాలని కోరుతూ ఆదారి ఆనంద్ కుమార్ సహాయ సహకారాలు మనందరికీ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏకేసి 121086320 సచివాలయం అడ్మిన్ లాం హనోక్, వెల్ఫేర్ సెక్రెటరీ రాజాబాబు, శానిటరీ సెక్రెటరీ సత్తిబాబు, షిప్యాడ్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సచివాలయం కన్వీనర్ మీసాల సత్యనారాయణ, బాక్సింగ్ కోచర్స్ రామారావు, సాహెరా ఇంటర్నేషనల్ బాక్సర్స్ లీలప్రసాద్, గణేష్, శానిటరీ సూపర్వైజర్ శ్రీనివాస్, బాక్సింగ్ క్రీడాకారులు పిల్లలు పాల్గొన్నారు.

పేదల ఇంటి స్థలాలను సమాధులతో పోల్చడం దారుణం

విశాలాంధ్ర - పెందుర్తి: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలోని పేదలకు సొంత ఇంటి కల నెరవేర్చేందుకు 73 లక్షల మందికి ఇంటి స్థలాలు పంపిణీ చేస్తే, వాటిని చూసి ఓర్వలేక మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు వాటిని సమాధులతో పోల్చడం దారుణమని వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎస్.గోవింద్ పట్నాయక్ విమర్శించారు. వేపగుంటలో మీడియాతో మాట్లాడుతూ పేదలు అభివృద్ధి చెందడం చంద్రబాబుకు కంటగింపుగా ఉందని మండిపడ్డారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ ప్రభంజనం ఖాయమని ఆయన జోష్యం చెప్పారు. ఇకనైనా బుద్ధి మార్చుకోకపోతే ప్రజలే సరైన బుద్ధి చెబుతారని గోవింద్ పట్నాయక్ హెచ్చరించారు.

గడప-గడపకూ మన ప్రభుత్వం ద్వారా సమస్యలు పరిష్కారం

విశాలాంధ్ర - చీడికాడ: గడపగడపకు కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు అన్నారు. మండలంలోని చినగొగాడ గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఆయన ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో 737 మందికి 2 కోట్ల 47 లక్షల రూపాయలు లబ్ధి చేకూరిందన్నారు. గ్రామంలో ఇంటింటికి కులాయిలు కార్యక్రమంలో భాగంగా 210 కుళాయిలకు గాను 152 కుళాయిలు నిర్మాణాలు జరిగాయన్నారు. పాడైపోయిన వాటర్ ట్యాంక్ స్థానంలో 30వేల లీటర్ల నీటి సామర్థ్యం గల నూతన వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపడుతున్నామన్నారు. ఉపాధి హామీ పనిలో గాయపడిన మహిళను పరామర్శించి ఆమెకు అవసరమైన వైద్య ఖర్చులను అందించాలని అధికారులను ఆదేశించారు. పెన్షన్ పొందుతున్న దివ్యంగురాలు రేష్మ సమస్యను ఆయన పరిష్కరించారు. అనంతరం జి.కొత్తపల్లి కస్తూరిబా పాఠశాలలో కోటి 60 లక్షలు నాడు నేడు నిధులతో నిర్మించిన పాఠశాల భవనాన్ని ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీకూరచా జయమ్మ, జడ్పిటిసి శారదా, వరలక్ష్మి, వైసిపి మండల కన్వీనర్ గొల్లవిల్లి రాజబాబు, ఎంపీటీసీ కొళ్ల నాగమణి, సర్పంచ్ కొల్లి సూరినాయుడు, ఎంపిడిఓ జయప్రకాశరావు, కొల్లి శ్రీనివాస్, రాంకుమార్, ఐసిడిఎస్ పిఓ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ సమాచార హక్కు పరిరక్షణ సమితి జిల్లా కన్వీనర్‌గా నర్సి లోవరాజు

విశాలాంధ్ర - గొలుగొండ: జాతీయ సమాచార హక్కు పరిరక్షణ సమితి అనకాపల్లి జిల్లా కన్వీనర్‌గా గొలుగొండ మండలం ఎల్ పురం గ్రామానికి చెందిన నర్సి లోవరాజు (చిన్న)ను నియమించినట్లు రాష్ట్ర కన్వీనర్ ఉషారాణి తెలిపారు. జాతీయ సమాచార హక్కు పరిరక్షణ సమితి జాతీయ చైర్మన్ డాక్టర్ బొమ్మరబోయిన కేశవులు ఆదేశానుసారం రాష్ట్ర కన్వీనర్ కన్నెబోయిన ఉషారాణి లోవరాజును కన్వీనర్‌గా నియమిస్తూ నియమాక పత్రం అందజేశారు. అవినీతి రహిత సమాజ నిర్మాణంలో పాలుపంచుకునే విధంగా నా కర్తవ్యం నిర్వహిస్తానని లోవరాజు పేర్కొన్నారు. తనపై నమ్మకంతో అనకాపల్లి జిల్లా కన్వీనర్‌గా నియమించినందుకు జాతీయ చైర్మన్ డాక్టర్ బొమ్మరబోయిన కేశవులుకు, గాదం ఉత్తరయ్య మదిరాజు, ఉషారాణికి కృతజ్ఞతలు తెలిపారు.

దాతల సహకారంతో ఉచిత మజ్జిగ పంపిణీ

విశాలాంధ్ర - చోడవరం: రాష్ట్రంలోని స్వయంభూ దేవాలయాలు అన్నింటిలో అత్యంత మహిమాన్విత శక్తి కలిగిన చోడవరం శ్రీ విఘ్నేశ్వర స్వామి సన్నిధిలో మానవ సేవే మాధవ సేవ సంకల్పంతో దాతల సహకారంతో నెల రోజులుగా ఉచిత మజ్జిగ వితరణ నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు కొడమంచలి చలపతిరావు తెలిపారు. 32 వ రోజైన శనివారం మజ్జిగ పంపిణీలో భాగంగా ఆలయ ధర్మకర్త సువ్వాడ వెంకట విజయలక్ష్మి సోదరి మానవులు లక్ష్మిలాస్యప్రియ గంగాధర్ జ్ఞాపిక కాకినాడ వారి ఆర్థిక ప్రోత్సాహంతో మానవ సేవయే మాధవ సేవలో భాగంగా శుభ సంకల్పంతో బాట సారులకు, పాదచారులకు వేసవి దాహార్తి మజ్జిగ వితరణ జరిపారు.

పర్యావరణాన్ని కాపాడుకుందాం

విశాలాంధ్ర - రంపచోడవరం: ఏజెన్సీలో పర్యావరణాన్ని కాపాడవలసిన బాధ్యత ప్రతి పౌరుడుపై ఉందని ఐటిడిఎ పిఓ సూరజ్ గనేరో పిలుపునిచ్చారు. శనివారం రంపచోడవరంలోని ఐటీడీఏ సమావేశపు హాలులో అన్ని మండలాలకు సంబంధించిన అధికారులతో డివిజనల్ ఫారెస్ట్ అధికారి నరేందిరన్ అధ్యక్షతన సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా పీఓ మాట్లాడుతూ మనదేశంలోని పర్యావరణంను కాపాడుకునేందుకు కేంద్ర ప్రభుత్వం మేరీ లైవ్ మిషన్ లైవ్ ప్రోగ్రాం కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని అదేవిధంగా మన ఏజెన్సీ ప్రాంతంలో ప్రతి పౌరుడు పర్యావరణాన్ని కాపాడుకునే విధంగా ఈనెల 18వ తేదీ నుండి వచ్చేనెల ఐదో తారీకు వరకు పర్యావరణంపై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిహెచ్ఓ డాక్టర్ అనూష, వెలుగు ఏపీడీ ఎ.శ్రీనివాసరావు, డీఎల్‌డిఓ కె. కోటేశ్వరరావు, గిరిజన సంక్షేమ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.డేవిడ్ రాజ్, పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ సూర్యనారాయణ, డాక్టర్ గోపిక, ఎంపీడీవోలు ఎం వి ఆర్ కుమార్ బాబు, మడకం బాపన్న దొర, ఇఓపిఆర్డీలు శ్రీనివాసరావు, జాన్ మిల్టన్, అశోక్ కుమార్, ఎస్ ఓ మార్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

డిప్లమో కోర్సులలో ప్రవేశాలకు నోటిఫికేషన్

విశాలాంధ్ర - నర్సీపట్నం: ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం గుంటూరు పరిధిలో గల కళాశాలలో 2023- 24 విద్యా సంవత్సరానికి గాను డిప్లమో కోర్సుల్లో చేరే విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానించడానికి నోటిఫికేషన్ విడుదల చేస్తుందని రిషి పాలిటెక్నిక్ ఆఫ్ అగ్రికల్చర్ కరస్పాండెంట్ తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో వ్యవసాయ సేంద్రియ వ్యవసాయ విత్తన సాంకేతికత పరిజ్ఞానం వ్యవసాయ ఇంజనీరింగ్ డిప్లొమా కోర్సుల్లో చేరబోయే విద్యార్థులు ఎటువంటి ప్రవేశ పరీక్ష లేకుండా పదవ తరగతిలో వచ్చిన మార్కులు ఆధారంగా డిప్లమో కోర్సుల్లో ప్రవేశాలను ఆన్లైన్ కౌన్సెలింగ్ ద్వారా చేపడతారని తెలిపారు. వివరాలకు 98662 90416ను సంప్రదించాలన్నారు.

అంగన్వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారాన్ని అందించాలి

విశాలాంధ్ర - హుకుంపేట: అంగన్వాడి కేంద్రాల్లో గర్భిణిలకు,చిన్నారులకు నాణ్యమైన పౌష్టిక ఆహారం అందించాలని పబ్లిక్ హెల్త్ నర్సింగ్ అధికారిణి గుడిసేల భూలోకమ్మ అన్నారు. శనివారం మండలంలోని పర్యటనలో భాగంగా డి.చింతలవీధి, ఉరాడ బొడ్డపుట్టు అంగన్వాడి కేంద్రాంలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంగన్వాడీ కేంద్రంలో రికార్డులు పరిశీలించారు. ఈ నేపధ్యంలో అంగన్వాడి కేంద్రంలో ప్రభుత్వం అంది స్తున్న పౌష్టికాహారాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహా రాలను గర్భిణిలకు సక్రమంగా అందించాలని అన్నారు. గ్రామల్లో సీజనల్ వ్యాధులు ప్రభలకుండా ఏఎన్ఎంలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. గర్భిణిలు సుఖ ప్రసవాలు జరిగేందు కు వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలన్నారు. గర్భిణిల ఆరోగ్యంపై ఏఎన్ఎంలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, ఏఎన్ఎం లు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పెద్దేరు నదిలో వివాహిత దుర్మరణం

విశాలాంధ్ర - చోడవరం: మండలంలోని గౌరీపట్నం గ్రామంలో పెద్దేరు నదిలో శుక్రవారం అర్ధరాత్రి ప్రమాదవశాత్తు పడిపోయిన వివాహిత మంగా తులసి (24) దుర్మరణం చెంది శనివారం నాటికి తేలింది. స్టేషన్ ఎస్సై సూర్యనారాయణ, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గౌరీపట్నం గ్రామానికి చెందిన ముసలి నాయుడు భార్య మంగా తులసి (24) శుక్రవారం రాత్రి బహిర్భూమికి వెళ్లింది. పెద్దేరు నదిలో ప్రమాదవశాత్తు నీటిలో మునిగి చనిపోయింది. ఈమెకు నాలుగేళ్ల కుమారుడు పవన్ కుమార్ ఉన్నాడు. మృతురాలి సోదరుడు గణేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై సూర్యనారాయణ పేర్కొన్నారు.. దీనిపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

ఫుట్‌పాత్ ఆక్రమణలు తొలగింపు

విశాలాంధ్ర - పరవాడ: జీవీఎంసీ 85వ వార్డు పరిధి లంకెలపాలెం కూడలిలో ఫుట్‌పాత్ ఆక్రమణలను తొలగించేందుకు ఎట్టకేలకు అధికారులు శనివారం రంగంలో దిగారు. సబ్బవరం మార్గంలో రోడ్డుకిరువైపులా ఉన్న ఆక్రమణలను జీవీఎంసీ, పోలీస్ అధికారులు సంయుక్తంగా తొలగించారు. అసలే ఇరుకు రోడ్డు పైగా భారీ వాహనాల రాకపోకల దాటికి ఈ కూడలిలో నిత్యం ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. ముఖ్యంగా ఉదయం సాయంత వేళల్లో అయితే మనిషి మనిషి తప్పుకునే వీలు లేని పరిస్థితి ఉంటోంది. దీనికి తాత్కాలిక పరిష్కారం కొరకు జీవీఎంసీ,పోలీస్ ఉన్నతాధికారుల పర్యవేక్షణలో ఫుట్ పాత్ ఆక్రమణలు తొలగించారు. ఇక్కడ వ్యాపారస్తులకు అధికారులు ముందస్తు సమాచారం ఇవ్వడంతో వారు స్వచ్ఛందంగా ఈ ఫుట్ పాత్ ఆక్రమణలకు సహకరించారు. సీఐ పెద్దిరెడ్డి ఈశ్వరరావు 79,85 వార్డుల సచివాలయ సెక్రటరీలు, జీవీఎంసీ సిబ్బంది పాల్గొన్నారు.

చంద్రబాబు మాటలను వెనక్కు తీసుకోవాలి

విశాలాంధ్ర - పద్మనాభం: మాజీ మంత్రి, భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాస రావు ఆదేశాలతో పద్మనాభం మండల పార్టీ అధ్యక్షుడు కోరాడ లక్ష్మణ రావు, జెడ్పిటిసి సుంకరి గిరిబాబు ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా పద్మనాభం మండలం కూడలిలో వైసిపి శ్రేణులు పేదలను అసభ్య పదజాలంతో దూషిస్తూ అవమానకరంగా మాట్లాడిన బాబు డౌన్ డౌన్ హేళన మాటలు వెనక్కు తీసుకోవాలని నినాదాలతో హోరెత్తించారు. నిరసన కార్యక్రమంను ఉద్దేశించి పార్టీ అధ్యక్షుడు కోరాడ లక్ష్మణరావు మాట్లాడుతూ పేదలను దళితులు ను బడుగు బలహీన వర్గాల వారిని కించపరుస్తూ మాట్లాడటం ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు ఇదేమి కొత్త కాదని ఈ విధమైన ఉచ్చారణ ఆయనకు వెన్నతో పెట్టిన విద్య అని గతంలో దళితులను కించపరిచేలా దళితులుగా పుట్టాలని ఎవరు కోరుకుంటారని అలాగే బిసి లు తోకలు కట్ చేస్తానని అనడం యావత్తు దేశం చూసిందని ఇపుడు అదే బడుగు బలహీన వర్గాల వారిపై వైసిపి ప్రభుత్వం అందించే సెంటు భూమి మిమ్మల్ని కట్టి పెట్టే శవ పేటిక కు సరిపోయే స్థలం అని పేదలును అవమానపరచడం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు. ఈ నిరసన ర్యాలీ కార్యక్రమంలో పద్మనాభం వైసిపి పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

గుండెపోటుతో సీపీఎం జిల్లా ఉపాధ్యక్షుడు సత్తిబాబు మృతి

విశాలాంధ్ర - నర్సీపట్నం: సీపీఎం పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు దుంపలపూడి సత్తిబాబు (60) గుండెపోటుతో మృతి చెందారు. ఉదయం అస్వస్థతగా ఉండడంతో ఆసుపత్రికి వెళ్లిన ఆయన వైద్యులు చికిత్స చేస్తుండగా ఆకస్మికంగా మృతి చెందారు. వామపక్ష నాయకుడిగా, సిపిఎం పార్టీలో అనేక పదవులు నిర్వహించి బడుగు బలహీన వర్గాలకు అండదండలుగా నిలిచి ఎన్నో పోరాటాలు చేశారు. స్థానిక సిపిఐ, సిపిఎం నాయకులు తో పాటు పలువురు వ్యాపారులు రాజకీయ పార్టీలు నేతలు కార్మికులు ఆయన భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.

కామ్రేడ్ డి.సత్తిబాబు మృతి పట్ల సంతాపం

విశాలాంధ్ర -గొలుగొండ: భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఎం) జిల్లా సిఐటియు నాయకులు దుంపలపూడి సత్తిబాబు అకాల మరణం చెందడంతో వారి కుటుంబ సభ్యులకు గొలుగొండ మండలం సిపిఐ పార్టీ కార్యదర్శి మేక భాస్కరరావు, సహాయ కార్యదర్శి రాధాకృష్ణ, రైతు సంఘం నాయకులు మేక సత్యనారాయణ సంతాపం తెలిపారు. నిత్యం పేద ప్రజలు సమస్యల గురించి పోరాటాలు చేసే కామ్రేడ్ సత్తిబాబు గుండెపోటు రావడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మన మధ్యన లేకపోవడం తీవ్రంగా కలిసివేసిందని వారు అన్నారు.

మండలంలో ప్రవీణ్‌ప్రకాష్ పర్యటన

విశాలాంధ్ర - హుకుంపేట: మండల కేంద్రంలో చేరుకున్న రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ జూనియర్ కాలేజీలో జరుగుతున్న నాడు నేడు పనులను పర్యవేక్షించారు. గ్రాంటుల వివరాలు ప్రిన్సిపాల్ సింహాచలం నాయుడును, జూనియర్ ఇంజనీర్ ధ్రువకుమారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాసాడ ప్రాథమిక పాఠశాలకు చేరుకొని అక్కడ జరిగిన పనులను ప్రవేశించి పిల్లల వర్క్ బుక్స్ పరిశీలన కోసం గ్రామస్తులతో ముచ్చటించారు. హాట్ హాట్‌గా సాగిన విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ పర్యటన అధికారుల గుండెల్లో గుబులు పుట్టించినప్పటికీ ప్రశాంతంగా సాగిపోవడముతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీవో అభిషేక్, అల్లూరు జిల్లా డిఇఓ, ఎంపీడీవో వెంకట్రావు, జూనియర్ ఇంజనీర్ ధృవకుమార్, ఎంఈఓ బాబురావు, ఏపీడబ్ల్యు రజని, సంబంధిత అధికారులతో పాటు ఇంజనీరింగ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ

విశాలాంధ్ర - పద్మనాభం: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలకు శనివారం పెంట గ్రామ సర్పంచి బోధల పావని భర్త గౌరీ శంకర్‌లు వారి ఆర్థిక సహాయంతో చల్లని మజ్జిగ పానీయాన్ని ప్యాకెట్ల రూపంలో పంపిణీ చేశారు. పెంట గ్రామంలోని కిల్లవాని చెరువు పూడికతీత పనులు చేపడుతున్న ఉపాధి హామీ పథకం కూలీలకు మజ్జిగను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెంట పంచాయితీ ఉప సర్పంచ్ అనుమాలు శెట్టి తాతాజీ, తెలుగుదేశం పార్టీ నాయకులు కరిమిరెడ్డి కన్నం నాయుడు, పాసిల వెంకటరమణ, రొంగలి దేవుడు బాబు, తెలుగు యువత నాయకులు కరిమిరెడ్డి సతీష్ కుమార్, కొత్తలి రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

రామలింగం పడాల్ కుటుంబానికి అండగా టీడీపీ

విశాలాంధ్ర - చింతపల్లి : తెదేపా సీనియర్ నాయకుడు స్వర్గీయ బేర రామలింగం పడాల్ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని ఆ పార్టీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి మత్స్యరాస మణి కుమారి అన్నారు. అల్లూరి జిల్లా చింతపల్లి మండలం ఎర్ర బొమ్మలు గ్రామంలో శనివారం నిర్వహించిన తెదేపా సీనియర్ నాయకుడు బేర రామలింగం పడాల్ పెద్ద కర్మ కార్యక్రమానికి విచ్చేసిన ఆమె రామలింగం పడాల్ సతీమణి, కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి నివాళులు అర్పించిన అనంతరం ఆమె మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుండి రామలింగం పడాల్ మండలంలో పార్టీ బలోపేతానికి అహర్నిశలు శ్రమించారన్నారు. ఆయన లేని లోటు పార్టీకి తీర్చలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ చింతపల్లి మండల మాజీ అధ్యక్షుడు, ఎర్రబొమ్మల మాజీ ఎంపీటీసీ సభ్యుడు బేరా సత్యనారాయణ, ఎర్ర బొమ్మలు గ్రామ తెదేపా నాయకులు పాల్గొన్నారు.

భారీగా గంజాయి పట్టివేత

విశాలాంధ్ర - ఆనందపురం: ఆనందపురం బ్రిడ్జిపై శుక్రవారం టాస్క్ ఫోర్స్ పోలీసులు మాదకద్రవ్యాలపై ఉక్కుపాదంలో భాగంగా పక్కా సమాచారంతో తనిఖీలు నిర్వహించగా భారీగా గంజాయి పట్టుబడింది. గంజాయి తరలిస్తున్న హైచర్ వాహనాన్ని తనిఖీ చేయగా 1000 కేజీలకు పైగా గంజాయి సుమారు 25 బస్తాలు 40 కేజీల బ్యాగులలో పగడ్బందీగా తరలిస్తున్నారు. లారీ నెంబర్ 05 4665 వాహనంలో ఈశ్వరరావు (30), వంటలు సూరిబాబు (28) ఇద్దరు వ్యక్తులను గంజాయితో ఉన్న వాహనంతో పాటు స్వాధీనం చేసుకొని ఆనందపురం పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

అందరి సమిష్టి నిర్ణయం తర్వాతే సమ్మె ప్రారంభం

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: జీవీఎంసీలో పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికులు సమస్యలు పరిష్కరించకపోతే అందరితో సమిష్టి నిర్ణయం చేశాకే సమ్మెను చేపడతామని, ప్రస్తుతానికి సమ్మెను వాయిదా వేస్తున్నామని జీవీఎంసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ (వైసీపీ టీయూ) అధ్యక్షులు వివి రామన్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయంపై ఇప్పటికే మీడియా సమావేశం ద్వారా అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, ప్రజలకు తెలియజేశామన్నారు. ఈ సందర్భంగా జీవీఎంసీ లో ఉన్న కొన్ని యూనియన్లు మాతో సంప్రదించి అందరూ కలిసి ఒక కార్యాచరణ ప్రకటిద్దామని, ఉమ్మడి కార్యాచరణ ద్వారా పోరాటం చేస్తే బలమైనటువంటి పోరాటంగా తీసుకు వెళ్ళొచ్చని అభిప్రాయ పడినట్లు తెలియజేశారు. జీవీఎంసీలో ఉద్యోగులు సమస్యలు కూడా కచ్చితంగా పరిష్కారం అవుతాయని అందరూ అభిప్రాయపడ్డారని తెలియ జేశారు. అదేవిధంగా అమరావతి జేఏసీ నాయకులు బొప్పరాజు వెంకటే శ్వర్లు కూడా త్వరలోనే రాష్ట్రస్థాయిలో ఒక కార్యాచరణ ఉంటుందని, ఆ పోరా టంలో మీరు కూడా భాగస్వాములు కావాలని కోరినట్లు వామన రావు మీడి యాకు తెలియజేశారు. నిరవధిక సమ్మె, అధికారుల నిర్లక్ష్య వైఖరిపై యూనియన్ కార్యాలయంలో జరిగిన విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశంలో అన్ని విషయములు చర్చించి 20 తేదీ అర్ధరాత్రి నుండి నిర్వహించవలసిన సమ్మెను వాయిదా వేయడం జరిగిందన్నారు. జీవీఎంసీ ఉద్యోగ సంఘాల నాయకులతో, రాష్ట్ర సంఘాల నాయకులతో చర్చించి తదుపరి కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు.

మత్స్యలింగేశ్వరుడ్ని దర్శించుకున్న ఏఎస్పీ

విశాలాంధ్ర - హుకుంపేట: మండల పరిధిలో గల మతం పంచాయతీలో గల మత్స్యలింగేశ్వర స్వామిని అల్లూరి జిల్లా ఏఎస్పీ ధీరజ్ కుమార్ (ఐపీఎస్) శనివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ ఐ సతీష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అప్రకటిత విద్యుత్ కోతలతో ప్రజల అవస్థలు

విశాలాంధ్ర - చింతపల్లి: మునుపెన్నడూ లేని విధంగా మన్యంలో ఎండలు మండుతున్నాయి. గడచిన వారం రోజుల క్రితం వరకు ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో కురిసిన వర్షం, దట్టమైన పొగ మంచు, చలి గాలుల తీవ్రతతో వణికిన మన్యంవాసులు ప్రస్తుతం ఎండల తీవ్రతకు విలవిల్లా డుతున్నారు. మైదాన ప్రాంతాలను తలపించేలా మన్యంలోను సూరీడు తన ప్రతాపాన్ని చూపుతున్నాడు. వారం రోజులుగా ఏజెన్సీలో పగటి ఉష్ణోగ్రతలు అధికమయ్యాయి. ఉదయం నుంచే భానుడు తన ప్రతాపాన్ని చూపుతున్నాడు. మధ్యాహ్నం సుమారు 11 గం నుంచి ఎండ మరింత తీవ్ర రూపం దాల్చి విజృంభించడంతో మన్యంవాసులు ఇళ్ల నుంచి బయటకు రావడానికి హడలి పోతున్నారు. శీతల పానీయాల అమ్మకాలు అధికమయ్యాయి. సా. 5 గం. వరకూ ఎండ తీవ్రత అధికంగా ఉంటుంది.కాశ్మీరును తలపించే ఆంధ్రా-కశ్మీర్ లంబసింగిలో చల్లదనానికి పెట్టింది పేరు. అటువంటిది నేడు ఏజెన్సీ ప్రాంతం మైదాన ప్రాంతానికి ఏ మాత్రం తీసి పోవడం లేదు. ఒకప్పుడు అధికంగా కనిపించే అడవులు అభివృద్ధి పేరుతో వృక్షాలను తొలగించడం వలన నేడు అడవులు అంతరించిపోతున్నాయి.

అప్రకటిత విద్యుత్ కోత: వేళాపాలా లేని విద్యుత్ కోతతో ప్రజలు సతమతమౌతున్నారు. ఒక పక్క వేసవి తాపం, ఉక్కపోతలతో ఉక్కిరిబిక్కిరి చేస్తుండగా, మరో పక్క అప్రకటిత విద్యుత్ కోత, దోమల వ్యాప్తి తో మన్య వాసులు నిద్రలేని రాత్రులు గడపక తప్పని పరిస్థితి. విద్యుత్ సరఫరా ఎప్పుడు నిలిచి పోతుందో? తిరిగి ఎప్పుడు వస్తుందో? తెలియని పరిస్థితిలో మన్య వాసులు మగ్గుతున్నారు.

బీజేపీ విశాఖ జిల్లా ఇన్‌చార్జిగా పుట్టా

విశాలాంధ్ర - వి.మాడుగుల: విశాఖ పార్లమెంటు జిల్లా బిజెపి ఇన్చార్జిగా సీనియర్ బిజెపి నాయకులు, పార్టీ శిక్షణ తరగతుల త్రిసభ్య కమిటీ సభ్యుడైన పుట్టా గంగయ్య నియామకమయ్యారు. ఈ మేరకు పార్టీ ఏపీ అధ్యక్షుడు సోము వీర్రాజు ఆదేశాలు జారీ చేశారు. ఈనెల 19న కృష్ణాజిల్లా గన్నవరంలో జరిగిన పార్టీ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఈ నియామకం చేపట్టినట్టు గంగయ్య శనివారం తెలిపారు. మాడుగులకు చెందిన గంగయ్య సీనియర్ బిజెపి నాయకునిగా వున్న ఆయన గతంలో రాష్ట్ర యువమోర్చా ప్రధాన కార్యదర్శిగా, రెండుసార్లు ఉమ్మడి విశాఖ జిల్లా పార్టీ అధ్యక్షునిగా, ఉత్తరాంధ్ర జోనల్ ఇంచార్జిగా, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్గా, రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా, ఇంకా పార్టీలో అనేక పదవులను చేపట్టారు. విశాఖ పార్లమెంటు జిల్లా ఇన్చార్జిగా తనను నియమించడం పట్ల రాష్ట్ర అధ్యక్షుడు సోమ వీర్రాజుకి కృతజ్ఞతలు తెలిపారు.